


# PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 57, పేజీలు - 08
గురువారం, జులై 31, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD






## భారత్‌పై 25 శాతం సుంకాలు విధించిన డొనాల్డ్ ట్రంప్

2లో..



## ట్రంప్ 25 శాతం సుంకాలపై కేంద్రం స్పందన

3లో..




## 43 ఓటీటీలను నిషేధించిన కేంద్రం

4లో..



## పాలస్తీనాపై బ్రిటన్ హెచ్చరిక

**తీవ్రంగా స్పందించిన ఇజ్రాయెల్**

6లో..

# ఆయన వైపే మొగ్గు

**- ఊరిస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక**
**- పోటీలో సీనియర్ నేతలు కూడా - అజారుద్దీన్‌కు అవకాశం.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది హాట్ టాఫిక్‌గా మారింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో ఇక్కడ బైపోల్ రాగా.. అధికార కాంగ్రెస్ నుంచి ఎవరు పోటీ చేస్తారనే విషయం ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ పార్టీ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యర్థి ఎంపికపై ఓ క్లారిటీ ఇచ్చారు. స్థానిక వ్యక్తికే టికెట్ ఇస్తామని ప్రకటించారు. ఈ ఉప ఎన్నికకు కాంగ్రెస్ నుంచి పలువురి పేర్లు చర్చల్లో ఉన్నాయి. గతంలో ఇదే స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన భారత మాజీ క్రికెటర్, సీనియర్ కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్ , దివంగత నేత పీజేఆర్ కూతురు విజయారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన రోహిన్‌రెడ్డి, నవీన్ యాదవ్, నాంపల్లి నుంచి పోటీ చేసి ఓడిపిపోయిన ఫిరోజ్ ఖాన్ తదితరులు రేసులో ఉన్నారు. తాజాగా, కాంగ్రెస్ మైనారిటీ ప్రతినిధులు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ను కలిశారు. కేబినెట్‌లో మైనారిటీలకు ప్రాతినిధ్యం లేనందున కనీసం ఈ ఉప ఎన్నిక టికెట్‌ను తమ వర్గానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో వారు అజారుద్దీన్ పేరును బలంగా బలపరిచినట్లు సమాచారం. ఈ విజ్ఞప్తిని పీసీసీ చీఫ్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అజారుద్దీన్ వైపే అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయమై తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌లు సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తున్నట్లు తెలిసింది. అభ్యర్థిగా అజారుద్దీన్ పేరును ఫిక్స్ అయ్యారని అధికారికంగా

2లో..

### పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని విడిచే వరకు
# సింధూ జలాలు నిలిపేస్తాం

**- కీలక ప్రకటన చేసిన జై శంకర్**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరుద్ఘాటించారు. బుధవారం నాడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని తేల్చి చెప్పారు. సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని, అయితే మోదీ ప్రభుత్వం వాటిని మార్చవచ్చని నిరూపించిందని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న

2లో..

### ఏపీలో అపారవనరులున్నాయి..
# పెట్టుబడులతో రండి

**- అవకాశాలు అందుకోవాలని సింగపూర్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు**

సింగపూర్ / అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను

2లో..



### ఏపీలో జీసీసీ
# ఏర్పాటు చేయండి

**- ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థను కోరిన మంత్రి నారా లోకేశ్**



సింగపూర్ / అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాలని ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థను కోరారు. సింగపూర్‌లో ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్

2లో..

### గొర్రెల స్కాం కేసులో
# ఈడీ దూకుడు

**- హైదరాబాద్‌లో 10 చోట్ల దాడులు**
**- తలసాని మాజీ ఓఎస్డీ కల్యాణ్‌ను అరెస్టు చేసిన ఈడీ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గొర్రెల పంపిణీ స్కామ్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ గుండమరాజు కల్యాణ్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు అరెస్ట్ చేశారు. తెలంగాణలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 700 కోట్ల గొర్రెల పంపిణీ కుంభకోణం లో మనీ లాండరింగ్ జరిగిందన్న ఫిర్యాదులతో

2లో..

### ఏపీ లిక్కర్ కేసులో
# కీలక పరిణామం

**- భారీగా నగదు సీజ్ చేసిన సిట్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఏపీ మద్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొత్త కోణం వెలుగు చూసింది. ఈ కేసులో ప్రధాన నిందితులలో ఒకరైన రాజ్ కెసిరెడ్డి ఇచ్చిన సమాచారంతో భారీగా నగదును అధికారులు సీజ్ చేశారు. 12 బాక్సుల్లో భద్రపరిచిన ఏకంగా రూ. 11 కోట్ల నగదును అధికారులు గుర్తించారు. నిందితులు ఇస్తున్న సమాచారంతో సిట్ అధికారులు పలు చోట్ల సోదాలు చేపట్టిన క్రమంలో పెద్ద ఎత్తున

2లో..

### గురుకుల విద్యార్థుల
# సమస్య పరిష్కరించండి

**- గురుకుల విద్యార్థుల పాదయాత్రపై స్పందించిన హరీష్ రావు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ నేతలు రాజకీయాలు చేయడం మానుకుని, గురుకులాల్లో విద్యార్థులకు మంచి భోజనం పెట్టడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అలంపూర్ గురుకుల విద్యార్థులు చేస్తున్న పాదయాత్ర పై హరీశ్ రావు స్పందించారు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసం కాంగ్రెస్ నేతలు పాదయాత్ర చేయడం సరికాదని, గురుకుల పిల్లల పాదయాత్రపై ఫోకస్ చేయాలని ప్రభుత్వానికి చురకలు అంటించారు. దిగజారుతున్న గురుకుల,

2లో..

## విజయవంతంగా కక్ష్యలోకి 'నైసార్'

**- అంతరిక్ష ప్రయోగాల్లో ఇస్రో ఖాతాలో మరో భారీ విజయం**
**- నాసాతో కలిసి ప్రపంచంలో ఖరీదైన శాటిలైట్ ఉపగ్రహం**
**- ప్రతి 12 రోజులకు ఒకసారి భూమి గురించి సమాచారం**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ సంయుక్తంగా రూపొందించిన నిసార్ ఉపగ్రహాన్ని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి బుధవారం సాయంత్రం నింగిలోకి పంపారు. 26.30 గంటల కౌంటర్ డౌన్ అనంతరం జీఎస్ఎల్వీ ఎఫ్ 16 రాకెట్ బుధవారం సాయంత్రం 5.40 గంటలకు నాసా- ఇస్రో సింథటిక్ అపార్చర్ ను మోసుకెళ్లింది. ప్రయోగ

2లో..



### ఈడీ విచారణలో
# రాజకీయం లేదు

- బెట్టింగ్ యాప్‌ల ప్రచారం కేసులో ఈడీ ఎదుట హాజరైన ప్రకాశ్ రాజ్
- దాదాపు ఐదు గంటల పాటు విచారించిన ఈడీ
- బెట్టింగ్ యాప్‌లతో డబ్బులు సంపాదించాలని ఎవరూ భావించవద్దన్న ప్రకాశ్ రాజ్
- ఇక నుంచి తాను బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేయబోనని స్పష్టీకరణ

2లో..



### సీఎం రేవంత్ తో మీనాక్షి నటరాజన్,
# మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

**- జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశం**
**- పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌పై చర్చ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో వారు భేటీ అయ్యారు. తెలంగాణలో పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌లపై ఢిల్లీలో పోరాడేందుకు కార్యాచరణపై

2లో..

### భారత్‌పై 25 శాతం

## సుంకాలు విధించిన డొనాల్డ్ ట్రంప్

**- ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడి**

న్యూయార్క్ (ప్రశ్న న్యూస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై చర్యలు చేపట్టారు. భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. అమెరికా వస్తువులపై భారత్ అధిక సుంకాలు విధిస్తోందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రష్యా నుంచి భారత్ సైనిక ఉత్పత్తులను, ముఖ్యంగా చమురును ఎక్కువగా దిగుమతి చేసుకుంటోందని ఆయన తెలిపారు. వాటిపై పెనాల్టీ విధించనున్నట్లు వెల్లడించారు. మిత్రదేశమైనప్పటికీ భారత్‌తో తమ వ్యాపారం తక్కువగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు.అమెరికా విధించిన గడువు మేరకు భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇంకా కుదరలేదని ఆయన తెలిపారు. ఈ కారణంగా సుంకాన్ని విధించినట్లు వెల్లడించారు. అయితే, ఆగస్టు 1 వరకు చర్చల్లో ఫలితం తేలకుంటే సుంకాన్ని విధిస్తానని ప్రకటించిన ట్రంప్, గంటల వ్యవధిలోనే తన నిర్ణయాన్ని మార్చుకొని సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. భారత్ రష్యాతో స్నేహ సంబంధాలను కొనసాగించడం, కొన్ని రోజులుగా రష్యా నుంచి ముడి చమురు, ఆయుధాలను కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

## ట్రంప్ 25 శాతం సుంకాలపై కేంద్రం స్పందన

**- జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటామన్న కేంద్ర ప్రభుత్వం**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం సుంకం విధిస్తామని ప్రకటించిన నేపథ్యంలో, భారత కేంద్ర ప్రభుత్వం స్పందించింది. జాతీయ ప్రయోజనాలను రక్షించుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం భారత ఎగుమతులపై ప్రభావం చూపే అవకాశం ఉందని, అయినప్పటికీ దీనిని ఎదుర్కోవడానికి తగిన వ్యూహాలను రూపొందిస్తామని తెలిపింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన సుంకం వల్ల భారత్ నుంచి ఉక్కు, అల్యూమినియం, ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్ వంటి రంగాల ఎగుమతులకు దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ సవాలును అధిగమించేందుకు భారత్ ఇతర వాణిజ్య భాగస్వాములతో చర్చలు జరపడం, ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషించడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు సంకేతాలు వెలువరించింది.

కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారులు స్పందిస్తూ, "మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, దేశీయ పరిశ్రమలను పరిరక్షించడానికి అవసరమైన అన్ని అడుగులూ వేస్తాం. అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు అనుగుణంగా ముందుకు సాగుతాం" అని పేర్కొన్నారు. ఈ సుంకం విధానం అమలులోకి వస్తే, భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలపై దీర్ఘకాలిక ప్రభావం ఉండొచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అయితే, భారత్ తన వాణిజ్య వ్యూహాలను సమీక్షించి, ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకునే దిశగా కృషి చేస్తుందని కేంద్రం స్పష్టం చేసింది.

## 43 ఓటీటీలను నిషేధించిన కేంద్రం

**- విచ్చలవిడిగా అభ్యంతరకర వీడియోలు**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అశ్లీలత, అనైతికత, హింసను ప్రోత్సహించే కంటెంట్‌ను ప్రసారం చేస్తున్న పలు ఓటీటీ వేదికలపై కేంద్ర ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తోంది. ఇటీవల 24 యాప్‌లు, వెబ్‌సైట్‌లపై నిషేధం విధించగా, ఇప్పటి వరకు 43 ఓటీటీ వేదికలను బ్లాక్ చేసినట్లు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ లోక్‌సభకు తెలియజేశారు. ఓటీటీ వేదికల్లో విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న అభ్యంతరకర వీడియోలను నియంత్రించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. అశ్లీలత, హింస, సాంస్కృతిక అంశాలపై సున్నితమైన కంటెంట్‌ను నియంత్రించేందుకు చట్టపరమైన, నైతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టిన చర్యల్లో భాగంగానే 43 ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లను నిషేధించినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఓటీటీ వేదికలు చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను ప్రసారం చేయరాదని స్పష్టం చేసింది. ప్రసారం చేసే కంటెంట్‌ను వయస్సు ఆధారంగా వర్గీకరించాలని మంత్రి సూచించారు. ఐటీ చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారమే ఇది జరగాల్సి ఉందని ఆయన అన్నారు. పిల్లల వయస్సుకు తగని రీతిలో ఉన్న కంటెంట్‌ను నియంత్రించేందుకు తగిన రక్షణ చర్యలు, యాక్సెస్ నియంత్రణ చర్యలను అమలు చేయాలని ఓటీటీ వేదికలకు సూచించారు. సంబంధిత శాఖలతో సంప్రదింపుల అనంతరం చట్టాన్ని ఉల్లంఘించేలా ప్రసారం చేస్తున్న 43 ఓటీటీ కంటెంట్‌లను నిషేధించినట్లు ఆయన తెలిపారు.

## పాలస్తీనాపై బ్రిటన్ హెచ్చరిక

**- తీవ్రంగా స్పందించిన ఇజ్రాయెల్ ప్రధాని**

టెహ్రాన్ (ప్రశ్న న్యూస్) బ్రిటన్‌పై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ తీవ్రంగా విరుచుకుపడ్డారు. కాల్పుల విరమణకు అంగీకరించని పక్షంలో పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తామని బ్రిటన్ చేసిన హెచ్చరికను ఆయన ఖండించారు. హమాస్ ఉగ్ర కార్యకలాపాలకు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ బహుమతి ఇస్తున్నారని, తద్వారా హమాస్ బాధితులను శిక్షిస్తున్నట్లు అవుతోందని నెతన్యాహూ ఆరోపించారు. తమ సరిహద్దు ప్రాంతంలోని ఆ భూభాగాన్ని దేశంగా గుర్తిస్తే, అది భవిష్యత్తులో బ్రిటన్‌కు ముప్పుగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఉగ్రవాదులను బుజ్జగించే చర్యలు ఏ మాత్రం పనిచేయవని, బ్రిటన్ విషయంలోనూ ఇదే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.గాజాలో కాల్పుల విరమణ దిశగా ఇజ్రాయెల్ ముందుకు రాకపోతే, సెప్టెంబరులో జరిగే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తామని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ హెచ్చరించారు. హమాస్ కూడా తమ వద్ద బందీలుగా ఉన్నవారిని తక్షణమే విడుదల చేయాలని సూచించారు. అంతేకాకుండా కాల్పుల విరమణ ఒప్పందంలో సంతకం చేయాలని, నిరాయుధీకరణకు కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులపై ప్రపంచవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతున్న తరుణంలో, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ కూడా పాలస్తీనాను దేశంగా గుర్తిస్తామని ఇటీవల ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని ఇజ్రాయెల్, అమెరికా ఖండించాయి.

## విజయవంతంగా

## కక్ష్యలోకి 'నైసార్'

కేంద్రం నుంచి రాకెట్ బయలుదేరిన 18 నిమిషాల తర్వాత నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని చేర్చింది. భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులో, 98.40 డిగ్రీల కోణంలో సూర్య అనువర్తిత కక్ష్యలోకి ఉపగ్రహం విజయవంతంగా చేరినట్టు ఇస్రో ప్రకటించింది. ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలు సంబరాలు చేసుకున్నారు. నిసార్ ప్రయోగం విజయవంతం కావడంపై కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ' ముఖ్యంగా నాసా వంటి ప్రఖ్యాత సంస్థతో కలిసి ప్రయోగం చేపట్టడంఇది అతిపెద్ద అంతర్జాతీయ సహకారాలలో ఒకటి, ఈ ప్రయోగాలు ప్రధాని మోదీ 'విశ్వ బంధు భారత్' దార్శనికతలో భాగం' అని అన్నారు.ఇక, నిసార్ ఉపగ్రహం సాయంతో ప్రపంచవ్యాప్తంగా భూ ఉపరితలంపై మంచు ప్రాంతాల్లో జరిగే మార్పులను తెలుసుకోవచ్చు. భూమి అణువణువునూ 12 రోజులకు ఒకసారి ఇది పరిశీలించి సమాచారం పంపుతుంది. భూమి పొరల్లో జరిగే కదలికలు, భూకంపాలు, అగ్నిపర్వతాల విస్ఫోటనాలు, సముద్రమట్టం పెరుగుదల, సునామీల వంటి ప్రకృతి వైపరీత్యాలకు కారణమయ్యే పరిస్థితులు, వాటి ముందస్తు సంకేతాలను గుర్తించేందుకు నిసార్ అందజేసే సమాచారాన్ని ఉపయోగించనున్నారు.

ఈ ఉపగ్రహం అందజేసే సమాచారం సాయంతో హిమాలయాల్లోని హిమనీనదాల ప్రవాహ తీరు, మంచుచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాలను ఇస్రో శాస్త్రవేత్తలు పర్యవేక్షిస్తారు. ఎస్‌యూవీ వాహనం పరిమాణంలో ఉండే ఈ ఉపగ్రహం బరువు 2,394 కిలోలు.ఎల్-బ్యాండ్, ఎస్-బ్యాండ్, సింథటిక్ అపార్చర్ రాడార్ వంటి పరికరాలు ఉన్నాయి. ఇవి ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా మేఘాలు, దట్టమైన అడవుల్లో కూడా హై-రిజల్యూషన్ ఫొటోలను సేకరించే సామర్థ్యం దీనికి ఉంది. ఈ భూ దిగువ కక్ష్య ఉపగ్రహం ప్రపంచ మొత్తాన్ని ఇది 12 రోజుల్లో మ్యాపింగ్ చేసి సమాచారాన్ని అందజేయగలదని ఇస్రో పేర్కొంది. ఎల్- బ్యాండ్‌ను నాసా, ఎస్-బ్యాండ్‌ను ఇస్రో రూపొందించాయి. ఇక, ప్రపంచంలోనే అతి తక్కువ ఖర్చుతో అంతరిక్ష ప్రయోగాల్లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అద్భుతాలు చేస్తోంది. అతి తక్కువ ఖర్చుతోనే చంద్రుడి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 ద్వారా భారత్ విజయవంతంగా అడుగుపెట్టింది. ఈ మిషన్ కోసం రూ.12,500 కోట్లను ఖర్చుచేశారు. అలాగే, సార్ అనే కొత్త సాంకేతికతను వినియోగించారు. ఇందులో అమర్చిన రెండు రకాల రాడార్లు దట్టమైన అడవుల్లో కూడా సమాచారాన్ని సేకరించగలవు. భూ పరిశీలన కోసం చేపట్టిన ఉపగ్రహ ప్రయోగాల్లో ఇదే అత్యంత ఖరీదైన కావడం మరో విశేషం. అయితే, ఇస్రో మాత్రం అత్యంత తక్కువ ఖర్చుతోనే ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసింది. అమెరికా తొలుత ఐరోపా స్పేస్ ఏజెన్సీ ద్వారా ఈ ప్రయోగం చేపట్టాలని భావించినా.. అధిక ఖర్చు కారణంగా ఇస్రోతో ఒప్పందం చేసుకుంది.

## ఆయన వైపే మొగ్గు

ప్రకటించటం ఒక్కటే మిగిలి ఉందని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. కాగా, ఈ నిర్ణయంపై ఫిరోజ్ ఖాన్ అసహనం వ్యక్తం చేశారు. ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆయన గెలిచే వారికే అవకాశం ఇవ్వాలని అన్నారు. స్థానికులకే టికెట్ ఇస్తామనటం సరికాదన్నారు. రాహుల్, ప్రియాంక ఎక్కడ్నుంచి ఎంపీలుగా ప్రాతినిథ్యం వహిస్తున్నారో ఓసారి తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. కాగా, ఈ ఉప ఎన్నికను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. హైదరాబాద్‌లో కాంగ్రెస్ బలాన్ని చూపించడానికి, రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు ఇది ఒక బలమైన సంకేతంగా కాంగ్రెస్ భావిస్తుంది. ఈ ఉప ఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనుందని సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది. బీజేపీ సైతం జూబ్లీహిల్స్ బైపోల్‌లో విజయం సాధించి సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది.

## పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని విడిచే వరకు సింధూ జలాలు నిలిపేస్తాం

చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని ఆయన గుర్తు చేశారు.

## గొర్రెల స్కాం కేసులో ఈడీ దూకుడు

సోదాలు నిర్వహించారు. కల్యాణ్ ఇంట్లో పెద్ద ఎత్తున నగదు లభించింది. సోదాల తర్వాత కల్యాణ్ కుమార్ ను అరెస్టు చేసారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హైదరాబాద్‌లో ఎనిమిది స్థలాలలో సోదాలు నిర్వహించింది, ఇందులో కల్యాణ్ కుమార్ ఇల్లు కూడా ఉంది. కల్యాణ్ ఇంట్లో ఈడీ అధికారులు భారీ మొత్తంలో నగదు, పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. నగదు లెక్కించడానికి నోటు లెక్కింపు మెషీన్లను కూడా ఉపయోగించారు. కల్యాణ్ కుమార్, తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఓఎస్డీ గా ఉన్న సమయంలో, గొర్రెల పంపిణీ పథకంలో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అతను ఇతర అధికారులు , మధ్యవర్తులతో కలిసి నిధుల దుర్వినియోగం చేసినట్లు ఏసీబీ ఆరోపించింది.తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో పేద గొల్ల కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద, గొల్ల కుటుంబాలకు గొర్రెలు మరియు పొట్టేళ్లను సబ్సిడీ రేట్లతో అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, ఈ పథకంలో భారీ అవినీతి జరిగినట్లు ఆరోపణలు రావడంతో, తెలంగాణ యాంటీ-కరప్షన్ బ్యూరో (ఏసీబీ) దర్యాప్తు చేపట్టింది. ఏసీబీ ప్రాథమిక దర్యాప్తులో ఈ స్కామ్‌లో సుమారు రూ. 700 కోట్ల నిధులు దుర్వినియోగమైనట్లు తేలింది.నకిలీ బ్యాంకు ఖాతాలు మరియు షెల్ వెండర్ల ద్వారా నిధులు మళ్లించారు. గొర్రెల కొనుగోలు, రవాణా, పంపిణీలో అక్రమాలు జరిగాయని గుర్తించారు. ఇన్వాయిస్‌ల నకిలీ తయారీ, గొర్రెలకు ఉపయోగించే ఇయర్ ట్యాగ్‌ల డూప్లికేషన్, రవాణా కోసం అనధికార వాహనాల వినియోగం వంటి అక్రమాలు జరిగాయని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సీఏజీ) నివేదికలో వెల్లడయింది. 2024 మే 31న, ఏసీబీ కల్యాణ్ కుమార్‌ను, తెలంగాణ స్టేట్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈఓ సబావత్ రామచందర్‌ను రూ. 2.1 కోట్ల నిధుల దుర్వినియోగం కేసులో అరెస్టు చేసింది. ఆ కేసులో బెయిల్ పై వచ్చారు. ఓఎస్డీని అరెస్టు చేయడంతో అందరి దృష్టి తలసానిపై పడింది. తలసాని శ్రీనివాస్ యాదవ్ 2019 నుండి బీఆర్ఎస్ ప్రభుత్వంలో జంతు సంవర్ధక శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ స్కామ్ ఆయన మంత్రిగా ఉన్న సమయంలో జరిగింది ప్రస్తుతం తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై నేరుగా ఎటువంటి కేసు లేదు. కానీ అతని మాజీ ఓఎస్డీ కల్యాణ్ కుమార్, ఇతర అధికారుల అరెస్టు కారణంగా ఆయన పేరు తరచూ చర్చల్లోకి వస్తోంది.

## ఏపీలో జీసీసీ ఏర్పాటు చేయండి

బుధవారం నాడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విశాఖపట్నం ఐటీతో పాటు డేటా సిటీగా అభివృద్ధి చెందుతోందని, జీసీసీ సెంటర్ల ఏర్పాటుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. ఇటీవలే ఏఎన్‌ఎస్‌ఆర్ సంస్థ విశాఖలో జీసీసీ ఏర్పాటుకు ఎంఓయూ కుదుర్చుకుందని గుర్తుచేశారు. జీసీసీలకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ విశాఖలో ఉందని, ఏబీమ్ కన్సల్టింగ్ అక్కడ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, వ్యయ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకొని ఏబీమ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సేవలకు విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. మంత్రి లోకేశ్ ప్రతిపాదనలకు ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజు సానుకూలంగా స్పందించారు. తమ సంస్థ స్ట్రాటజీ, మేనేజ్‌మెంట్ ఐటీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, క్లౌడ్, సెక్యూరిటీ, అవుట్‌సోర్సింగ్ సేవలను అందిస్తుందని తెలిపారు. సింగపూర్, థాయ్‌లాండ్, ఇండోనేషియా, మలేషియా, వియత్నాంలో తమ సంస్థకు సుమారు 1,200 మంది నిపుణులైన కన్సల్టెంట్‌లు ఉన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, శాప్ ఆధారిత సేవలను అందించడంపై దృష్టి సారిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని టోమోకాజు హామీ ఇచ్చారు.

## ఏపీలో అపారవనరులున్నాయి.. ట్టుబడులతో రండి

ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రీయల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు.

### ఏపీలో పెట్టుబడులకు కేపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధుల ఆసక్తి

అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం ఐటీ పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

### డాల్ఫిన్ సిటీ.. బొటానికల్ గార్డెన్

మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్- ఎస్‌ఎంబీసీ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు. పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం

నగదు స్వాధీనం చేసుకున్నారు.

### ఫాం హౌస్‌లో అట్ట పెట్టెల్లో నోట్ల కట్టలు

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో ఈ నగదును సిట్ అధికారులు గుర్తించి సీజ్ చేశారు. ఏపీ లిక్కర్ కేసును సిట్ అధికారులు సీరియస్ గా తీసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో మద్యం కేసులో నిందితుడు వరుణ్ పురుషోత్తం వెల్లడించిన విషయాల ఆధారంగా సిట్ అధికారులు తనిఖీలు చేపట్టారు. సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో తనిఖీలు చేపట్టిన పోలీసులు నోట్ల కట్టలు చూసి ఆశ్చర్యపోయారు. అట్టపెట్టెల్లో ఉంచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. నిందితులు ఇంకా ఎక్కడెక్కడ నగదు దాచారు, బ్యాంకు ఖాతాల్లో ఉన్నాయా, ఎక్కడైనా ఇన్వెస్ట్ చేశారా అనే కోణాల్లో సిట్ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

### లోతుగా దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులు

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జూన్ 2024లో రాజ్ కెసిరెడ్డి, చాణక్య ఆదేశాలతో వినయ్ సాయంతో వరుణ్ పురుషోత్తం అనే మరో నిందితుడు రూ.11 కోట్ల నగదును అట్ట పెట్టెలల్లో ఉంచి ఆఫీస్ ఫైల్స్ పేరుతో దాచిపెట్టాడు. విచారణలో నిందితులు వెల్లడించిన వివరాలతో అధికారులు తనిఖీలు చేసి నగదును గుర్తించారు. సిట్ విచారణలో నిందితుడు వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించడంతో ఏపీ లిక్కర్ స్కామ్ నిజాలు బయటకు వస్తున్నాయి. ఏపీలో 3500 కోట్ల మేర లిక్కర్ స్కామ్ జరిగినట్లు సిట్ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఇటీవల వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఈ కేసులో సిట్ అధికారులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. ఈ లిక్కర్ స్కామ్ ద్వారా రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఏపీ ప్రభుత్వం తెలిపింది. గత వైసీపీ ప్రభుత్వం మద్యం వ్యాపారాన్ని ప్రైవేట్ వ్యాపారులకు అప్పగించి కుంభకోణానికి పాల్పడిందని ఆరోపణలున్నాయి. రాజ్ కెసిరెడ్డి బినామీ సంస్థ యూపీ డిస్టిలరీస్ పేరును సిట్ తొలి చార్జ్‌షీటులోనే ప్రస్తావించడం తెలిసిందే.

### ఫామ్‌హౌస్ యజమాని ఎవరు

వర్ధమాన్ కాలేజీ సమీపంలో ఉన్న సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్ ఓనర్ విజయేందర్‌రెడ్డిగా గుర్తించారు. ఆయన తల్లి పేరిట ఈ ఫామ్‌హౌస్ ఉంది. స్టోర్ రూమ్‌లో బియ్యం బస్తాల మధ్యలో ఈ నగదును దాచి ఉంచారని సిట్ అధికారులు తెలిపారు. నగదు లభ్యం కావడంపై ఈడీ, ఐటీ లిక్కర్ స్కామ్ కేసుపై దర్యాప్తు చేయనున్నాయి. ఈ కేసులో వైసీపీ నేతల పేర్లు వినిపిస్తుండగా దర్యాప్తులో వారి పాత్ర తేలుతుందని కూటమి నేతలు చెబుతున్నారు. అయితే ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టి వైసీపీ నేతలను వేధిస్తున్నారని ఆ పార్టీ నేతలు మండిపడుతున్నారు.

## గురుకుల విద్యార్థుల సమస్య పరిష్కరించండి

సోషల్ వెల్ఫేర్ స్కూళ్లను కాపాడాలని రేవంత్ రెడ్డికి హితవు పలికారు.

### ప్రశ్నిస్తే కేసులు పెట్టడం కాదు.. విద్యార్థులకు ఏం చెబుతారు

ప్రభుత్వ వైఫల్యాలు, హామీల అమలు, రైతుల సమస్యలపై ప్రశ్నించిన వారిపై, ప్రతిపక్షాలపై జులుం ప్రదర్శించే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తమ సమస్యలు పరిష్కరించాలని గురుకుల విద్యార్థులు చేస్తున్న పాదయాత్రకు ఏం సమాధానం చెబుతారు?. పరిపాలన గాలికి వదిలేసి, కేవలం రాజకీయాలు చేసే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి గురుకులాల సమస్య కనిపించకపోవడం దారుణం. తరగతి గదుల్లో ఉండాల్సిన భావి భారత పౌరులను నడిరోడ్డు ఎక్కించిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది దక్కుతుంది.

### క్లాసులో ఉండాల్సిన విద్యార్థులు పాదయాత్రలో..

చదువుకోవాల్సిన విద్యార్థులను పట్టెడు అన్నం, తాగు నీళ్ళ కోసం రోడ్డెక్కి పాదయాత్రలు చేసే దుస్థితి కల్పించింది రేవంత్ రెడ్డి అసమర్ధ పాలన. వీ వాంట్ జస్టిస్ అన్నందుకు పోలీసులతో బలవంతంగా విద్యార్థులను డీసీఎంలలో తరలించిన నీచమైన చరిత్ర ఇందిరమ్మ రాజ్యానిది. నేడు తెలంగాణలోని గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు, విద్యార్థుల సమస్యలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ నివేదిక అడిగినా తెలంగాణ ప్రభుత్వంలో చలనం ఉందా.

### కలెక్టరేట్‌కు పాదయాత్రగా వెళ్తున్న విద్యార్థులు

సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరవాలి. మీ కాంగ్రెస్ పాలనలో పతనమవుతున్న గురుకుల వ్యవస్థను గాడిన పెట్టకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు. జోగులాంబ గద్వాల్ జిల్లాలోని అలంపూర్ చౌరస్తా నుంచి పాదయాత్రగా వెళ్లి విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు ఇవ్వాలనుకున్న ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని తక్షణం పరిష్కారం చూపించాలి. అంతే కానీ స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మరోసారి పాదయాత్ర డ్రామాలు మొదలు పెట్టడం సరికాదు. గురుకుల విద్యార్థులు చేస్తున్న పాదయాత్రల మీద ఫోకస్ చేసి వారి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని' హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ విషయంపై చొరవ చూపి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కు సూచించారు. తమకు తాగడానికి మంచినీళ్లు కూడా లేవని ఉప్పు నీళ్లు తాగుతున్నామని, నాణ్యమైన భోజనం కూడా పెట్టడం లేదని చాలా సమస్యలు ఉన్నాయని విద్యార్థులు తెలిపారు. కలెక్టర్ దృష్టికి తమ సమస్య తీసుకెళ్లి పరిష్కారం చూపాలని కోరడానికి వెళ్తుంటే పోలీసులు బలవంతంగా విద్యార్థులను పాదయాత్ర మధ్యలోనే డీసీఎంలలో తరలించారు.

## సీఎం రేవంత్ తో మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

చర్చించారు. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణ వీరి మధ్య చర్చకు వచ్చింది. ఆగస్టు 5న పార్లమెంటు ఉభయసభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టాలని నిర్ణయించారు. మరుసటి రోజు అంటే 6న జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, బీసీ సంఘాల నేతలు పాల్గొంటారు. 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందజేస్తారు. ఇందుకోసం ప్రత్యేక రైలులో ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి వెళతారు. ఢిల్లీ పర్యటన తర్వాత పాదయాత్ర యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించారు.

## ఈడీ విచారణలో రాజకీయం లేదు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నటుడు ప్రకాష్ రాజ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జూలై 30 న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో ఉన్న తమ జోనల్ కార్యాలయంలో ఆన్‌లైన్ బెట్టింగ్ , గ్యాంబ్లింగ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో దాదాపు ఐదు గంటల పాటు ప్రశ్నించింది. జంగిల్ రమ్మీ వంటి అనధికార బెట్టింగ్ యాప్‌లకు ప్రకాష్ రాజ్ ప్రమోషన్ చేచశారు. ఇందులో ప్రకాష్ రాజ్‌తో పాటు ఇతర సినీ ప్రముఖులు కూడా ఉన్నారు. విచారణ తర్వాత ప్రకాష్ రాజ్ మీడియాతో మాట్లాడారు.

ఇది బెట్టింగ్ యాప్‌ల మనీలాండరింగ్ కేసని తాను 2016 లో ప్రమోట్ చేశానన్నారు. నైతిక ప్రాతిపదికన, నేను దానిని కొనసాగించలేదన్నారు. దాని నుండి డబ్బు సంపాదించాలని అనుకోనందున ఎటువంటి డబ్బు అందుకోలేదని వారికి సమాచారం ఇచ్చానన్నారు. తన బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను (ప్రమోషన్‌కు మూడు నెలల ముందు, ఆరు నెలల తర్వాత వరకు ఈడీ అధికారులకు సమర్పించారు. ఈ విచారణలో ఎటువంటి రాజకీయ కారణాలు లేవని, అధికారులు తమ విధులను నిర్వర్తిస్తున్నారని, ఒక పౌరుడిగా తాను సహకరించడం తన బాధ్యత అని ప్రకాష్ రాజ్ స్పష్టం చేశారు.ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లైన జంగిల్ రమ్మీ, జీత్‌విన్, లోటస్365, ఏ23, యోలో247, ఫెయిర్‌ప్లే వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా జరిగిన అక్రమ బెట్టింగ్ , గ్యాంబ్లింగ్‌కు సంబంధించిన కేసు. ఈ యాప్‌లు కోట్ల రూపాయల విలువైన "అక్రమ" నిధులను సమీకరించినట్లు ఈడీ అనుమానిస్తోంది.

సైబరాబాద్ పోలీసులు మార్చి 2025లో వ్యాపారవేత్త పీఎం ఫణీంద్ర శర్మ ఫిర్యాదు మేరకు 25 మంది సెలబ్రిటీలు, ఇన్‌ఫ్లూయెన్సర్‌లపై బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌కు సంబంధించి ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. ప్రకాష్ రాజ్‌తో సహా 29 మంది సెలబ్రిటీలు , ఇన్‌ఫ్లూయెన్సర్‌లు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రమోషన్‌లు ఎంటర్‌టైన్‌మెంట్ లేదా ఛారిటబుల్ కంటెంట్‌గా ఉండి, అనధికార గ్యాంబ్లింగ్ యాప్‌లను ప్రోత్సహించినట్లు ఈడీ సందేహిస్తోంది. ఈ యాప్‌ల ప్రమోషన్ కారణంగా చాలా మంది ఆర్థిక నష్టాలను చవిచూశారని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# కృత్రిమ కాలు అందించిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం కు చెందిన ట్రాన్ జెండర్ ప్రమాదవశాత్తు కాలు కోల్పోయి నడవలేని స్థితిలో ఉన్న విషయాన్ని స్థానిక నాయకులు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ దృష్టికి తీసుకురావడంతో 5లక్షల 50 వేల రూపాయల విలువైన జర్మన్ టెక్నాలజీతో నడవడానికి అనుకూలంగా ఉండే కృత్రిమ కాలును వారికి అందించారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కసనబోయిన రామ్మూర్తి, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు వాంకుడోత్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్

జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సొంత ఇంటి కల సాకారం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల పరిధిలోని బోజ్యా తండా గ్రామపంచాయతీ నందు ఈరోజు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడి ఆహ్వానం మేరకు ఇందిరమ్మ గృహ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ మరియు వారితోపాటు టిపిసిసి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు గోపు రామకృష్ణ, సేవాదళ్ మండల అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ధరావత్ కాన్సిరాం, మెంతుల కృష్ణ, లావుడియా రవి మరియు తదితరులు ఉన్నారు.

# మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా అనాధ పిల్లలకి స్పాన్సర్షిప్



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) జిల్లాలో గల తల్లిదండ్రులను కోల్పోయిన 18 సంవత్సరాల లోపు బాలలకి స్పాన్సర్షిప్ ఇవ్వడం కోసం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా 32 మంది లబ్ధిదారులను ప్రాథమికంగా గుర్తించి వారి ధ్రువపత్రాలను పరిశీలించడం జరిగింది. అలాగే వారి ఆర్థిక స్థితిగతులను పరిశీలించడం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొని విద్యార్థుల బాలలతో సంభాషించారు వారికి ఉన్న కష్ట నష్టాలను అడిగి తెలుసుకున్నారు. వారి బాధలను చూసి వారిని ధైర్యంగా చదువుకొని ముందుకు వెళ్లి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి వివరాలను తెలుసుకొని వారికి కావలసిన సదుపాయాల గురించి ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజ్యంను ఆదేశించారు అలాగే వారికి ఇంటి జాగా స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అవసరం ఉన్నవారికి హాస్టల్ సదుపాయం కల్పించవలసిందిగా ఆదేశించారు.ఠ ఈ కార్యక్రమంలోచైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అంజయ్య, సభ్యులు కాజ మోహినోదీన్, డిహబ్ కోఆర్డినేటర్ రోజా, డిసిపిఓ కవిత ఎల్సిపిఓ అంజయ్య పిఓ ఎన్ఐసీ గగన్ పిఓ ఐసి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) పేద విద్యార్థిని చదువు కోసం అవసరమైన ఫీజు చెల్లించేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన దుంపెట నాగరాజు – రమ దంపతుల కుమార్తె దక్షిత మధ్యప్రదేశ్ లోని కత్నిలో గల ఆల్ ఇండియా సైనిక్ పాఠశాల లో 7 వ తరగతి చదువుతుంది. 7 వ తరగతి కోసం 2 లక్షల 50 వేలకు పైగా ఫీజు చెల్లించాల్సి ఉండగా, తమది పేద కుటుంబం అని, తమ కుమార్తె చదువుకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను విద్యార్థిని తల్లిదండ్రులు వేడుకున్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విద్యార్థిని దక్షిత చదువు నిమిత్తం 1 లక్ష రూపాయల చెక్కును సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఛాంబర్ లో విద్యార్థిని తండ్రి నాగరాజు కు అందజేశారు. ఉన్నత చదువులు చదివేందుకు దక్షిత కు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు దక్షిత తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన జేఏసీ నాయకులు**

**అధికారుల పై అసత్య ప్రచారాలను ఖండించిన సిరిసిల్ల జిల్లా ఉద్యోగుల జేఏసీ, టీ.ఎన్.జి.ఓ, టి.జి.ఓ, రెవెన్యూ సంఘాల నాయకులు**

సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) సామాజిక మాధ్యమాలలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులపై జరుగుతున్న అసత్య ప్రచారాల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యోగుల జేఎసి , వివిధ సంఘాల ప్రతినిధులు కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పై సామాజిక మాధ్యమంలో జరుగుతున్న అసత్య ప్రచారాల పై సిరిసిల్ల జిల్లా ఉద్యోగుల జేఏసీ, టీ.ఎన్.జి.ఓ, టి.జి.ఓ , రెవెన్యూ సంఘాల నాయకులు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించి ఖండించారు. కలెక్టర్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ప్రవీణ్ మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై ఫేస్ బుక్, యూ ట్యూబ్ చానెల్స్ లో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని అన్నారు. 13 నెలలుగా జిల్లా కలెక్టర్ సిరిసిల్లలో పని చేస్తున్నారని, ఇప్పటి వరకు ఏ ఉద్యోగులను కలెక్టర్ ఇబ్బందులకు గురి చేయలేదని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో కలెక్టర్ అనే గౌరవం లేకుండా కలెక్టర్ ఇష్టారాజ్యం, ఉపాధ్యాయుల వేధింపులు పేరిట ఇష్టం వచ్చినట్లు తప్పుడు కథనాలు ప్రచారం చేయడం దారుణమని అన్నారు. అధికారులను, ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎక్కడా, ఎప్పుడు వేదించ లేదని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా ఉద్యోగులకు చిన్న చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉద్యోగులకు సంబంధం లేదని, అనవసరంగా కలెక్టర్, జిల్లా యంత్రాంగంపై దురుద్దేశంతో తప్పుడు ఆరోపణలు చేయవద్దని అన్నారు.

సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,నియమ నిబంధనల ప్రకారం న్యాయంగా కలెక్టర్ విధులు నిర్వహిస్తున్నారని, రాజ్యాంగ బద్ధ విలువలను తూచా తప్పకుండా పాటిస్తున్నారని అన్నారు. ఆధారాలు లేకుండా తప్పుడు వార్తలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం క్షమించరాని నేరమని అన్నారు.వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాధా బాయి మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు పోవడంలో కలెక్టర్ నాయకత్వంలో జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషి ఎంతో ఉందని అన్నారు. ఉద్యోగులతో సత్సంబంధాలు నిర్వహిస్తూ మధ్య ఫలితాలు సాధిస్తున్న కలెక్టర్ పట్ల ప్రచారాలు చేయడం దారుణమని అన్నారు. జిల్లా పరిపాలనలో అధికారులకు కలెక్టర్ స్వేచ్ఛను ఇస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారని, కలెక్టర్ పట్ల అసత్య ప్రచారాలు చేయడం దారుణమని అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు చెందిన జిల్లా అధికారులు సిరిసిల్లలో 6 మంది ఉన్నారని, కలెక్టర్ ఎక్కడ కూడా ఎవరి పట్ల వివక్ష చూపించ లేదని అన్నారు. జిల్లా అధికారుల అసోసియేషన్ (డోర్స్) సంఘం అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ముక్కు సూటిగా వ్యవహరిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు నియమ నిబంధనలు ప్రకారం పకడ్బందీగా అమలు చేయడంలో సిరిసిల్ల జిల్లా ముందు ఉందని అన్నారు.(ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల



ఎంపిక, గ్రౌండింగ్ , నూతన రేషన్ కార్డుల పంపిణీ, సమగ్ర సర్వే వంటి అన్ని అంశాలలో సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ఉపాధ్యాయుల అడ్జెస్ట్ మెంట్ అంశంలో కలెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టర్ గౌరవాన్ని కించపరిచేలా అసత్య వార్తలు ప్రచారం చేసిన యూట్యూబ్ ఛానల్ పట్ల అత్యంత కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగంలో చేరినప్పుడే బదిలీలు సహజమని, ఇక్కడ ఎటువంటి విభేదాలు లేకుండా మనం పని చేస్తున్నామని అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలో ఉద్యోగులను బదిలీ చేసే అవకాశం కలెక్టర్ కు ఉందని, ఏ ఉద్యోగి కూడా వేధిస్తున్నట్లు ఫిర్యాదు చేయనప్పటికీ యూట్యూబ్ ఛానల్స్ లో అసత్య ప్రచారాలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్లకు సహకరిస్తున్న ఏసీపీ బాల శ్రీనివాస్

**అక్రమ షెడ్ పనులు ఆపేసామని చెబుతూనే షెడ్ పనులకు సహకారం**

**కెసిపి మాటలకు వాస్తవ పరిస్థితిలకు పూర్తి విరుద్ధం**

**ఏసీపీ బాల శ్రీనివాస్ చెప్పేది అబద్దాలని స్థానికుల మండిపాటు**

**షెడ్డు నిర్మాణ పనులు యదేచ్ఛగా జరుగుతున్న అడ్డుకొని చైన్ మెన్, ఏసిపి**

మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అవినీతి అక్రమాలకు కొదవ లేకుండా పోయింది. టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అన్ని అబద్ధాలు చెబుతూ ఫిర్యాదుదారులను, ప్రజలను, జర్నలిస్టులను తప్పుదోవ పట్టిస్తున్నారు. లక్షలలో జీతాలు తీసుకుంటున్న అధికారులు ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతూ కోట్లు సంపాదిస్తున్నారు పైకి చెప్పేటి నీతి సూత్రాలు లోపట చేసేటివి అవినీతి పనులు అన్నట్లుగా మారింది జిహెచ్ఎంసి లోని టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి లీలలు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి అంటే మామూలుగా కాదు అత్యంత జోరుగా అంటే పరిస్థితి ఎంత దారుణంగా మారిందో ఉన్నత అధికారులకు తెలువకపోవడం చూస్తుంటే డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్, సిసిపి, జిహెచ్ఎంసి కమిషనర్ లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వలెనే కిందిస్థాయిలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయని స్థానికులు ఆగ్రహం



వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అక్రమ షెడ్లు జోరుగా సాగుతున్నాయి. వాటిని కట్టడి చేయవలసిన అధికారులు, సిబ్బంది లంచాలకు ఆశపడి అందిన కాడికి దండుకొని అండగా నిలుస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకటా రెండా ఏకంగా వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు సాగుతుంటే అధికారులు మాత్రం సిబ్బంది కొరత చూపుతూ డబ్బు సంపాదనే ధ్యేయంగా ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతూ కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. నేరేడ్ మెట్ లోని జరుగుతున్న భారీ షెడ్ నిర్మాణంపై విలేకరులు ఏసీపి బాల శ్రీనివాస్ ను వివరణ కోరగా అక్రమ షెడ్డు నిర్మాణ పనులను ఆపివేసినట్టు తెలిపారు. కానీ అక్కడికి వెళ్లి చూస్తే అక్రమ షెడ్ పనులు యదేచ్ఛగా జరుగుతున్నాయి అంటే ఏసీపీ అమ్ముడుపోయి అబద్ధాలు చెబుతున్నారా.? లేక బాధ్యతారాహిత్యంగా వ్యవహరించి జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గాలికి వదిలేస్తున్నారా.? ఏది



ఏమైనా ఆయన వ్యవహార శైలితో జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండిపడమే కాకుండా భవిష్యత్తులో షడ్ల ద్వారా ప్రమాదాలు జరుగుతే ఏసీపి బాల శ్రీనివాస్ బాధ్యత వహిస్తారా.? ఆయనపై ఎందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పత్రికల్లో కథనాలు వస్తే వెంటనే చర్యలు తీసుకునేది పోయి కాలక్షేపంగా విధులు నిర్వహించుకోవడం కేవలం అనుమతులు ఇచ్చి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా కూల్చివేతలు చేయకుండా మౌనం వహించడం చూస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు డ్యూటీ పేరుతో అక్రమ సంపాదనే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైన సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి ఈ అక్రమ షెడ్ ను వెంటనే కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) వ్యవసాయ కళాశాల జగిత్యాల విద్యార్థులు వెంకటాపూర్ గ్రామ రైతువేదిక లో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం (రావెప్) ప్రోగ్రామ్ లో భాగంగా పిఆర్ఏ కార్యక్రమం నిర్వహించారు. పిఆర్ఏలో భాగంగా వెంకటాపూర్ యొక్క సామాజిక పటం, పటం, సీజనల్ క్యాలెండర్, కదలిక పటము, మాతృక పటం, పై చార్ట్, టైమ్ లైన్, బార్ చార్ట్, సమస్య చెట్టు వంటి పలు విధానాలను ఉపయోగించి ఊరి యొక్క స్థితిగతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ సాయివైష్ణవి, రైతులు, విద్యార్థులు శ్రవణ్, గోపీచంద్, మహేష్, పృథ్విష్, భరత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ఐక్యవేదిక సంఘం అభివృద్ధికి తోడ్పడతా: బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక నాయకులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రామంతపూర్ లో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి స్థలము కేటాయించాలని బండారి లక్ష్మారెడ్డి కి తెలిపారు. ముదిరాజ్ ఐక్య వేదిక సంఘం తరఫున దేవాలయ నిర్మాణం చేపడతామని శాసనసభ్యులు బండా లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వం తరపున స్థలము కేటాయించేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక అధ్యక్షుడు కొంపల్లి ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పీసరి శంకర్, ఉపాధ్యక్షులు కే. చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి కల్మకాల లింగం, సలహాదారుడు బి. స్వామి, సెక్రెటరీ జి.ప్రవీణ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యన్. ఎస్.ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టో సత్తా చాటిన శ్రీ చైతన్య రామంతాపూర్ విద్యార్థులు



ఉప్పల్ (ప్రశ్న న్యూస్)చైతన్య రామంతపూర్ పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ నాసా సెటిల్ మెంట్ ఇన్ హెల్త్ స్పేస్ డిజైన్ కాంటెస్ట్ లోని న్యూబిలాక్ అండ్ నేషనల్ వైడ్ హానరబుల్ మెన్షన్ కామెట్ సాధించినందుకు పాఠశాల ఏ.జి. యం. మహమ్మద్ నూర్ అలి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని అన్ని రంగాల్లో విద్యార్థులు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీతి రెడ్డి సెంటర్ ఫర్ డిఎన్ఏ టెక్నికల్ ఆఫీసర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం ఇతర గ్రహాలను అంతరిక్షాన్ని ఎందుకు



అన్వేషించాలి? అంతరిక్ష స్థిర నివాసం అనేది మానవ జాతికి ఒక గొప్ప వరం,ఏదైవా ఒక విపత్తు కారణంగా భూమిపై మానవ జాతి అంతరించిపోయె ప్రమాదం ఉందని, అంతరిక్షంలో స్థిర నివాసాలు ఉండడం వల్ల, మానవజాతి అంతరించి పోకుండా కాపాడు కోవచ్చు, అంతరిక్షంలో స్థిర నివాసాలు నిర్మించడానికి మరియు నిర్వహించు డానికి సరి కొత్త సాంకేతికతలు అవసరం. మన శాస్త్రజ్ఞులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి మరియు మన శాస్త్రీయ పరిజ్ఞానాన్ని విస్తరించడానికి సరికొత్త ప్రయోగాలు చేపడుతున్నారని భూమి అందమైన గ్రహం దానిని కాపాడుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందని విశ్లేషించి, సత్తా చాటిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగియున్న సృజనాత్మకతను వెలికి తీసి, మెరుగులు దిద్దితే భవిష్యత్తులో దేశాభివృద్ధికి పాటు పడుతారని ప్రస్తావిస్తు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు మెమొంటోలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్స్ పాల్ శ్రీ కీర్తి కోన, ఆర్.ఐ. మల్లిఖార్జున నాయుడు, జోనల్ ఎగ్జిక్యూటివ్ డోన్ పుల్లారావు, జోన్ కో ఆర్డనేటర్ రాజేంద్రప్రసాద్ డీన్. నాగరాజు, ఇంచార్జులు అరుణ్ కుమార్, వెంకటేశ్ గుప్త మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల మీద అధికారులు దృష్టి సారించాలి

- ప్రిన్సిపాల్ ఫ్యాకల్టీల ఇష్టా రీతి సెలవుల తో వెలవెలబోతున్న క్లాసులు
- బయట విద్యార్థులు తిరుగుతున్న పట్టించుకోని వైనం
- అగమ్య గోచరంగా మారిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల విద్య





ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇదే పరిస్థితి

**రాజేంద్రనగర్(ప్రశ్న న్యూస్)** బడుగు బలహీన వర్గాలు చదువుకోవడం కోసం ఉన్న ప్రభుత్వ కళాశాలల పనితీరు అద్వానంగా ఉన్నాయని నిత్యం ఉపాధ్యాయులు ఇ స్టా రీతిగా సెలవులు పెడుతుండడంతో ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థుల విద్య అగమ్య గోచరంగా మారుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేదరికంతో ప్రైవేట్ చదువులకు నోచుకోని చాలామంది విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో అందించే విద్య కోసం కళాశాలలో చేరితే అక్కడ ఉపాధ్యాయులు ఇస్టారీతిన సెలవులు పెడుతూ విద్యార్థులకు అందించాల్సినటువంటి విద్యకు శఠ గో పం పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, అదేవిధంగా గత మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈ కళాశాలలో ముఖ్యంగా ప్రవేట్ కళాశాలలో ఫీజులు చెల్లించలేక చదువుకొని ఏదో చిన్నప్పటి ఉద్యోగంతో స్థిరపడాలని తల్లిదండ్రుల ఆశలమేరకు విద్యార్థులు కూడా ప్రభుత్వ కళాశాలలో చేరడానికి మొగ్గ చూపిస్తున్న అక్కడి పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయి.

శంషాబాద్ జూనియర్ కళాశాలలో బుధవారం ఓ పత్రిక ప్రతినిధి అక్కడికి వెళ్లి పరిశీలించగా 12 మంది ఉపన్యాసకులు ఉండే కళాశాలలో కేవలం ఎనిమిది మంది మాత్రమే ఉన్నారు వారు కూడా క్లాస్ లో లేకుండా ఎక్కడో ఒకచోట ఉన్నారు తరగతి క్లాసులు అన్ని ఓ మోటివేటర్ వచ్చాడని ఆయనకు అప్పగించి వీరందరూ కూడా బయట తిష్ట వేశారు. ఇక పోతే ప్రిన్సిపాల్ గత రెండు రోజులుగా సెలవులో ఉన్నాడని ఇంకా రెండు మూడు రోజుల వరకు రాడని చెబుతున్నారు.ఐతే కేవలం ఈ ఏడాది 200 అడ్మిషన్ వచ్చాయని ఉపన్యాసకులు తెలుపుతున్నారు. ఏది ఏమైనా లక్షలాది రూపాయల వేతనాలు తీసుకుంటూ క్రమం తప్పకుండా విద్యను అందించాల్సినటువంటి ఉపన్యాసకులు సెలవులపై వెళుతూ ఉండడం తో ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థుల చదువులు అగమ్య గోచరంగా మారుతున్నాయి, కళాశాలలో విద్యార్థులు వస్తున్నారు బయటికి వెళ్తున్నారా ఏ విషయం కూడా పట్టించుకోకపోవడంతో బయట వరండా కాంపౌండ్ ల్లో విద్యార్థులు తిష్ట వేస్తుంటారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

శంషాబాద్ పట్టణ ప్రజలకు ఎప్పటినుంచో ఇక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటు కావాలని అనేక సందర్భాల్లో అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఎందుకంటే శంషాబాద్ మండల పరిధిలో అన్ని గ్రామాలలో విద్యార్థులు శంషాబాద్ లో ఉన్నటువంటి ప్రైవేట్ కళాశాలలో ఫీజులు కట్టలేక చాలా ఇబ్బందులు పడి ఎక్కడో హైదరాబాదులో ఉండే కళాశాలకు వెళుతుండడం చూసి కొందరు విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, సామాన్య పౌరులు, నిరుద్యోగులు సైతం శంషాబాద్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు కావాలని ఎంతో కృషి చేసి అధికారులను ఒప్పించి ప్రజాప్రతినిధులతో ఏకమై కళాశాల కోసం అహర్నిశలు శ్రమించారు. చివరకు ఎమ్మెల్యే కూడా ఇక్కడ కళాశాల ఉండాలని చెప్పి భావించి శంషాబాద్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారు. ఇక్కడ చదివే విద్యార్థులకు మంచి విద్యను అందించి భవిష్యత్తులో స్థిరపడే విధంగా చేయాలని కోటి ఆశలతోమంచి చదువులతో పాటు మంచి భవిష్యత్తు చూపించే విధంగా ఈ కళాశాల ఒక ఆదర్శంగా ఉండాలని ఎమ్మెల్యే భావించారు. అయితే డిగ్రీ కళాశాల రిపోర్టర్ పరిశీలించగా నాలుగు క్లాసులలో ఉపన్యాసకులు లేక విద్యార్థులే విద్యార్థులకు చెప్పుకునేటువంటి పరిస్థితి ఉంది. వాళ్ళ యొక్క జీవితం సెటిల్ అయ్యే క్రమంలో వాళ్లకు జీవితానికి సంబంధించిన పాఠాలు జీవితంలో ఏ విధంగా నిలబడాలో తెలియచెప్పే ఉపన్యాసకులు ఉంటే వాళ్ళు ఏదో విధంగా జీవితంలో సెటిల్ అయితారు కానీ, ప్రభుత్వం అందిస్తున్న లక్షలాది రూపాయల వేతనాలు తీసుకుంటూ ఇబ్బడి ముబ్బడిగా సెలవులు పెడుతూ విద్యార్థులకు విద్యకు ఆటంకం కలిగిస్తున్నారనేది తల్లిదండ్రుల ఆరోపణలు. ప్రభుత్వ కళాశాలల మీద అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో హిస్టారీతిగా దుమ్మాలు కొడుతూ ఒకరి తర్వాత ఒకరి సెలవులు పెడుతూ కళాశాల విద్యను అప్రతిష్ట పాలు చేస్తున్నారని, విద్యార్థులు జీవితంలో స్థిరపడడానికి ఇంటర్మీడియట్ డిగ్రీ విద్యలే కీలక ప్రధానం కానీ ఇక్కడ మాత్రం పరిస్థితులుభిన్నంగా ఉన్నాయి, ప్రైవేట్ కళాశాలలో ఎంతో బాగా విద్యనందిస్తున్నటువంటి ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా విద్యార్థుల యొక్క సంఖ్య విద్యార్థి హాజరు పట్టిగా ఏ విద్యార్థి రాలేదో ఆ విద్యార్థికి సంబంధించిన తల్లిదండ్రులకు ఫోన్ చేస్తూ విద్యార్థులు సరిగా కాలేజీకి కు వస్తున్నారా రావడం లేదా, మార్కుల పట్టిక ఇవన్నీ కూడా ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు చేరవేస్తూ ఉంటారు. విద్యార్థులకు ఒక భయం అంటూ ఉంటుంది కానీ ప్రభుత్వ కళాశాలలో లక్షల్లో వేతనాలు తీసుకుంటూ క్లాసులకు ఎగ నామం పెడుతూ విద్యార్థుల జీవితాలతోఆటలాడుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ కళాశాలలపై జరుగుతున్న పరిస్థితులపై దృష్టి సారించి అధికారికంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కి యాక్సిబిలిటీ అక్రిడేషన్

- జిఎంఆర్ ఏరో నేతృత్వంలోని కాన్సార్టియం
- సౌకర్యమైన ప్రయాణాన్ని మెరుగుపరచడం లో మరో గుర్తింపు
- జి హెచ్ ఎ ఐ ఎల్ సి ఈ ఓ ప్రదీప్ పనికర్






రాజేంద్రనగర్( ప్రశ్న న్యూస్)రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఏ ఏ ఐ సీ ఐ ఆక్సిసిబిలిటీ అక్రిడేషన్ – లెవెల్ వన్ లభించిందని జిఎంఆర్ ఏరో నేతృత్వంలోని కన్సార్టియం – జిఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ జి హెచ్ ఎ ఐ ఎల్ ప్రకటించడం తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు దివ్యాంగులు, గతి తక్కువ అన్న ప్రయాణికులు, సహా ప్రతి ఒక్కరికి మరింత చేరువైన సౌకర్యవంతమైన, గౌరవనీయమైన, ప్రయాణ అనుభవాన్ని అందించాలన్న ఆర్జిఐ దిశగా దోహదపడుతున్న ప్రగతిలో కీలకమైలురాయిగా నిలిచిందని ఏర్పాటు కౌన్సిల్ ఇంటర్నేషనల్ రూపొందించిన యాక్సిసిబిలిటీ ఎనాన్స్మెంట్ అక్రిడేషన్ అనేది ప్రపంచవ్యాప్తంగా విమానాశ్రయాలు తమ సౌలభ్య ప్రమాణాలను సమీక్షించుకొని మెరుగుపరుచుకునేందుకు రూపొందించబడింది అని అన్నారు. ఇందులో లెవెల్ 1 ప్రాథమిక దశ గా వ్యవహరిస్తుందని ఇది విమానాశ్రయాల్లో ఉన్న అడ్డు తగులుతున్న అంశాల గుర్తింపని ప్రస్తుత మౌలిక సదుపాయాలు సేవల మూల్యాంకనం, అంతర్జాతీయంగా గుర్తించబడిన ఉత్తమ ఆచరణల అమలు ప్రారంభానికి మార్గ నిర్దేశం చేస్తుందన్నారు. ఈ ప్రక్రియలో ఆర్ జి ఐ ఏ ను అనేక కీలక అంశాలపై మూల్యాంకనమైనది – శారీరక మౌలిక సదుపాయాలు సహాయ కార్యక్రమాలు సూచికల బోర్డులు, యాక్సిస్బుల్ వాష్రూములు, ప్రయాణికుల సేవలు, సహాయ కార్యక్రమాలు, సమాచార సాధనాలు, సిబ్బంది శిక్షణ, సంస్థ కల్చర్, మానవత్వాన్ని ప్రోత్సహించే నాయకత్వ దృక్పథం, ఉందని అన్నారు. ఈ విజయం సందర్భంగా జిహెచ్ఏఐఎల్ సి ఈ ఓ ప్రదీప్ పనికర్ మాట్లాడుతూ ఏ ఏ ఐ సి ఐ యాక్సిస్బిలిటీ అక్రిడేషన్ లెవెల్ లభించడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. సామాన్యంగా అందరికీ అందుబాటులో ఉండే ఎయిర్పోర్ట్ అనుభవాన్ని అందించాలన్న మా కట్టుబాటుకు ఇది గుర్తింపు పని అన్నారు. శారీరకంగా లేదా మెదడు తీర్పులో పరిమితులు ఉన్న ప్రతి ప్రయాణికుడు స్వాగతించబడుతున్నాడన్న తోడ్పాటును పొందుతున్నానన్న సఫలీకృతుడు అవుతున్నాడు అన్న అనుభూతితో ప్రయాణించగలగాలని అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక సదుపాయాలు కల్పించడం, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కల్పించడం వంటి చర్యల ద్వారా మార్గం వేస్తున్నామన్నారు. ఈ అక్రిడేషన్ ఆర్ జి ఐ ఏ సౌలభ్యం పట్ల ఉన్న నిబద్ధతను మాత్రమే కాకుండా, భవిష్యత్తులో మరింత మెరుగైన సమగ్ర ప్రమాణాల దిశగా అభివృద్ధిని సూచిస్తుందని అన్నారు.

## రోడ్డు విస్తరణ వ్యర్థాలు భక్తుల, స్థానికుల అవస్థలు

- శ్రావణమాసం నేపథ్యంలో అధికసంఖ్యలో భక్తుల తాకిడి
- అస్తవ్యస్తంగా కూల్చివేత రోడ్ల పరిసర ప్రాంతాలు
- యుద్ధప్రాతిపదికన వ్యర్థ శిధిలాలను తొలగించాలని ప్రజలు విన్నపం
- నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు





వేములవాడ(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో గత నెల జూన్ 15 న పట్టణ అభివృద్ధి లో భాగంగా రాజన్న ఆలయం నుండి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో తమ ఇళ్ళు, స్థలాలు కోల్పోయిన వారందరికీ నష్టపరిహారం చెల్లించి,కూల్చివేతలకు శ్రీకారం చుట్టారు. కూల్చివేత తర్వాత మిగిలిన వ్యర్థ ముడి సరుకులు (సిమెంట్ గోడ పెళ్లలు,మట్టి పెళ్లలు,విరిగిన కర్ర సామగ్రి తదితర) రోడ్లపై పేరుకుపోయాయి. భవనాలు,ఇళ్ళు కూల్చివేత కార్యక్రమం శరవేగంగా సాగింది కానీ వ్యర్థాలను తొలగించకపోవడంతో భక్తులు, స్థానికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లన్నీ శిథిలాలతో నిండిపోవడంతో ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు, కాలనీల్లో నివసించే ప్రజలకు



అసౌకర్యం కలుగుతోంది.

ఈ విషయమై ప్రజాప్రశ్న ప్రతినిధి వేములవాడ మున్సిపల్ కమీషనర్ ను జూలై 01 న వివరణ కోరగా, జూలై 10 లోపు వ్యర్థాలను తొలగిస్తామని తెలిపారు. కానీ జూలై నెలాఖరుకి వచ్చినా వ్యర్థాలు తొలగించకపోవడంతో పరిస్థితి యథాతథంగానే ఉంది.వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల దోమల పెరుగుదలతో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ప్రజల డిమాండ్లు** – స్థానిక స్వర్ణవ్యాపారి పొలాస ఆది నారాయణ మాట్లాడుతూ, “ప్రతిరోజూ దుమ్ము, వ్యర్థాలతో వ్యాపారాలు నష్టపోతున్నాయి. భక్తులు వస్తే ఇబ్బంది పడుతున్నారు. అధికారులు హామీ ఇచ్చినా చర్యలు తీసుకోలేదు,” అన్నారు. ఒక భక్తుడు వ్యాఖ్యానిస్తూ,ఇటీవలే పవిత్ర శ్రావణమాసం ప్రారంభమైన నేపథ్యంలో భక్తుల తాకిడి భారీగా ఉంటుంది. ఈ తరుణంలో “రాజన్న దర్శనం కోసం వచ్చే భక్తులు ఈ రోడ్డు మీద నడవడం కష్టంగా ఉంది. వ్యర్థాలు తొలగించి, రహదారిని శుభ్రం చేయాలని మున్సిపాలిటీ వెంటనే చర్యలు తీసుకోవాలి,” అని కోరారు.– పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ, “వ్యర్థాల కుప్పలతో పాఠశాలలకు ఆటోలో వెళ్లేందుకు వీలు లేకుండా కాలినడకన పంపాల్సి వస్తోందని, వ్యర్థాలతో దోమలు విపరీతంగా పెరిగాయి.చిన్నపిల్లలు జ్వరాలతో బాధపడుతున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి రోడ్లను క్లియర్ చేయాలి,” అని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో పలువురు పట్టణ ప్రజలు, భక్తులు,వ్యాపారులు మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని వ్యర్థాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా సైబర్ సెల్ (D4C) ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఓటిపి ఫ్రాడ్, ఏపీకే ఫైల్ ఫ్రాడ్, సైబర్ దాడుల నుండి తల్లిదండ్రులు,విద్యార్థులు ఎలా రక్షించుకోవాలి, సోషల్ మీడియాను సురక్షితంగా ఉపయోగించడం, ఆన్‌లైన్ షాపింగ్‌లో జాగ్రత్తలు,ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయడంలో ఉన్న ప్రమాదాలు వంటి అంశాలను వివరంగా వివరించారు. సైబర్ మోసానికి గురైతే డయల్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ సెల్ అధికారులు రాజు, శ్రీకాంత్, వేములవాడ రూరల్ సైబర్ వారియర్ రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం ప్రతి నిరుపేదకు సంక్షేమ ఫలాలు అందిస్తుంది

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు : ల్యాగల దేవయ్య
- మాన్వాడ గ్రామంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందజేత



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని మాన్వాడ గ్రామంలో బుధవారం చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బోయినిపల్లి మండలాధ్యక్షులు ల్యాగల దేవయ్య ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో,ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన ప్రతీ నిరుపేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలను అందిస్తుందని, చొప్పదండి నియోజకవర్గం సంక్షేమాభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఐరెడ్డి రాజ్యలక్ష్మి, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని శేఖర్, మాజీ ఎంపీటీసీ ల్యాగల బాలయ్య,కాంగ్రెస్ నాయకులు కర్నే కొమురయ్య ,సొసైటీ డైరెక్టర్ బత్తిని తిరుపతి, ఎలగందుల వేణు, కనుకయ్య ,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ అడ్మిషన్లు వినియోగించుకోవాలిద

**– నరేందర్ కుమార్**



యాచారం(ప్రశ్న న్యూస్) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల(బాలురు) 2025–26 విద్య సంవత్సరానికి సీఈసీ, అకౌంటింగ్, టాక్సేషన్, ఇన్సూరెన్స్, మార్కెటింగ్, ఒకేషనల్ కోర్సులో మొదటి సంవత్సరానికి ఖాళీ సీట్ల భర్తీకై జులై 31వ స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్ నరేందర్ కుమార్ తెలిపారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన పూర్తయ్యాక, అదే రోజు సాయంత్రం 4 గంటలకు ఎంపికైన విద్యార్థుల జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు.మార్చి 2025 సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు వచ్చిన మార్కుల ఆధారంగా అవకాశం ఇస్తామని అన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్, టిసి, బోనో ఫైడ్, క్యాస్ట్, ఇన్కమ్, ఎస్ ఎస్ సి మెమో, ఆధార్ కార్డు, వీటితోపాటు జిరాక్స్ రెండు సెట్స్, తీసుకొని రావాలని కోరారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు.

## దారుణం.. తండ్రిపై కత్తులతో దాడి చేసిన కొడుకు

ధర్మపురి,: జగిత్యాల జిల్లా రాయికల్‌లో తండ్రిపై కొడుకు కత్తితో దాడి చేసిన దారుణ ఘటన చోటుచేసుకుంది. అప్పులు తీర్చేందుకు తండ్రి లక్ష్మీ నర్సయ్య భూమిని అమ్మడంతో కోపంతో కొడుకు రాజేందర్, స్నేహితుడు అస్లంతో కలిసి కత్తులతో దాడి చేశాడు. 8 చోట్ల కత్తి గాయాలవడంతో నర్సయ్యను హైదరాబాద్‌కు తరలించారు. రాజేందర్ పోలీసులకు లొంగిపోయాడు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

వేములవాడ, : వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ కాలనీకి చెందిన బోడిగే (ఉంగురాల) శేఖర్ (60) బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులతోనే తిప్పాపూర్ లోని పిల్లిగుండ్ల మైసమ్మ ఆలయ సమీపంలో ఓ చెట్టుకు ఉరి వేసుకున్నట్లు తెలుస్తోంది. మృతుడికి సంతానం లేదు, భార్యతో కలసి వేములవాడలోనే ఉంటున్నాడు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## డెంగీ నివారణకు ప్రత్యేక చర్యలు

పాలేరు, : తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో డెంగీ కేసులు నమోదైనందున జ్వరాల కట్టడికి వైద్య, ఆరోగ్యశాఖ, పంచాయతీ ఉద్యోగులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఆదేశించారు. మండలంలోని చంద్రుతండాలో ఏడుగురికి డెంగీ నమోదు కావడంతో ఆమె గ్రామాన్ని పరిశీలించారు. డెంగ్యూ సోకిన వారి ఇళ్లలో అందరికీ పరీక్షలు చేయించడమే కాక సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించాలని తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

- కట్కూరి ఆంజనేయులు - గులాబి గూటికి చేరిన కట్కూరి ఆంజనేయులు
- ఎట్టకేలకు మాతృ పార్టీలో చేరిక - కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిక




**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, దేశాయిపల్లి గ్రామానికి చెందిన కట్కూరి ఆంజనేయులు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, పార్టీ మండలాధ్యక్షులు కెత్తెరపాక ఉమాకొండయ్య ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో మాతృపార్టీలో తిరిగి చేరారు.గతంలో టీఆర్ఎస్‌లో పనిచేసి, అనంతరం బహుజన్ సమాజ్ పార్టీలో కొనసాగిన ఆంజనేయులు, ఎట్టకేలకు మళ్లీ గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ,"గులాబి కండువాతోనే నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేసే బీఆర్ఎస్ సిద్ధాంతాలు నన్ను ఆకట్టుకున్నాయి. కొంతకాలం ఇతర పార్టీలో ఉన్నా నా మనసు ఎప్పుడూ మాతృపార్టీ వైపే ఉంది. మళ్లీ బీఆర్ఎస్ కండువా కప్పుకోవడం పట్ల ఆనందంగా ఉంది. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తాను" అని తెలిపారు. తనను తిరిగి పార్టీ లోకి ఆహ్వానించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఆంజనేయులు స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు పరిధిలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు జరుగుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించి లబ్ధిదారులకు నిర్మాణ సంబంధించిన తగు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారురాలు యాంజాల మంజులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు బేస్మెంట్ లెవెల్ పూర్తి అవడంతో 1 లక్ష రూపాయలు ఆమె బ్యాంక్ అకౌంట్ లో వేశారు. తదనంతరం 23వ వార్డు పరిధిలో మొహమ్మద్ రెష్మా సుల్తానాకు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సొంతిళ్ళు ఉండాలన్న లక్ష్యంతో ప్రతి పేదోడి కలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని,త్వరగా ఇళ్ళు నిర్మిస్తే ప్రభుత్వం నుంచి చెక్కులను పంపిణీ చేయిస్తామని తెలిపారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో ఇళ్లు లేని వారు ఉండకూడదనే లక్ష్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఉండేలా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం అండగా ఎప్పుడూ ఉంటుందని అన్నారు.ఇప్పటికే చౌకధరల దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లు కరెంటు ఉచితంగా,500 కే గ్యాస్ సిలిండర్,రైతు రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,రైతు భరోసా,62 వేల ఉద్యోగాలు ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు సింగిరెడ్డి భాగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ లిక్కర్ కుంభకోణం కేసులో సంచలనం

- శంషాబాద్ మండలం కాచారం లోని సులోచన ఫామ్ హౌస్ లో తెల్లవారుజామున ఏపీ సిట్ అధికారులు తనిఖీలు
- 12 అట్ట పెట్టలలో 11 కోట్ల నగదు స్వాధీనం
- నగదు స్వాధీనం చేసుకున్న ఏపీ సిట్ పోలీసులు



**రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది బుధవారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారం గ్రామంలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదురుగా ఉన్న సులోచన ఫామ్ హౌస్ లో ఏపీ సిట్ అధికారులు ముమ్మరంగా నిర్వహించారు. సులోచన ఫామ్ హౌస్ లో నిర్వహించిన సోదాల్లో 12 అట్టపెట్టెల్లో దాచిన 11 కోట్ల నగదును ఏపీ సిట్ పోలీసులు సీజ్ చేశారు. లిక్కర్ స్కీమ్ కేసులో %ఖ%1 నిందితుడైన రాజకీయ రెడ్డి ఆదేశాల మేరకు తాను ఆ డబ్బును దాచి ఉంచినట్లు వరుణ్ తెలిపాడని సిట్ అధికారులు పేర్కొన్నారు. వరుణ్ చాణిక్య కలిసి ఆ నగదును దాచినట్లు అంగీకరించారని తెలిపారు. రాజ్ కేసిరెడ్డి చాణిక్య ఇచ్చిన ఆదేశాల మేరకు 2024 జూన్ లో విజయ్ సహకారంతో వరుణ్ 11 కోట్ల నగదు ఉన్న 12 అట్టపెట్టలను ఆఫీస్ ఫైళ్ల పేరుతో శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫామ్ హౌస్ లో దాచి పెట్టినట్లు సిట్ విచారణలో తెలిపాడు. కాగా తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన ఏపీ లిక్కర్స్ గమ్ కేసులో సుమారు 3500 కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు గుర్తించింది జరగ ఇప్పటికే పలువురు కీలక నేతలు వైసిపికి చెందిన నేతలు అరెస్టు చేశారు.

## బూరుగుపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అతికం లచ్చయ్యకు కన్నీటి వీడ్కోలు

**- ప్రముఖుల సందర్శన-పార్థివ దేహానికి నివాళులు-ప్రగాఢ సంతాపం**
**- శోకసంద్రంలో బూరుగుపల్లి గ్రామస్తులు**



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)**రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్,సీనియర్ రాజకీయ నాయకుడు అతికం లచ్చయ్య గౌడ్ (1982లో ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి ప్రవేశించిన వారు) బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన అంత్యక్రియలు బుధవారం గ్రామంలో వందలాది మంది రాజకీయ నాయకులు,అభిమానులు, కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించబడ్డాయి.

### ప్రముఖుల నివాళులు

లచ్చయ్య మృతదేహానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూలమాల వేసి,శ్రద్ధాంజలి ఘటించి,ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి, లచ్చయ్య కుటుంబానికి ప్రభుత్వం పక్షాన అండగా ఉంటామని తెలిపారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీసీ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్ సహా పలువురు రాజకీయ ప్రముఖులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

### లచ్చయ్య గౌడ్ రాజకీయ ప్రస్థానం



ఎన్టీఆర్ ప్రభావంతో 1982లో తెలుగుదేశం పార్టీలో చేరిన లచ్చయ్య గౌడ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీడీపీ కార్యదర్శిగా,తెదేపా బోయినిపల్లి మండల అధ్యక్షుడిగా పనిచేశారు. సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రాజేశ్వరరావు ప్రధాన అనుచరుడిగా గుర్తింపు పొందారు. అభివృద్ధి పట్ల ఆయన చూపిన కృషి కారణంగా గ్రామ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు.

### సేవా కార్యక్రమాలు

సేవ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో ఫిల్టర్ వాటర్ ప్లాంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు దోహదపడ్డారు. వరుస ఎన్నికల ఓటములను ఎదుర్కొన్నప్పటికీ చివరికి బూరుగుపల్లి గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించి, కరోనా కాలంలో కూడా గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపారు.

### గ్రామ ప్రజల ఆవేదన

లచ్చయ్య గౌడ్ మృతి గ్రామ ప్రజలను శోకసంద్రంలో ముంచెత్తింది.ఆయనతో సుదీర్ఘ కాలం పనిచేసిన అనుచరులు,సన్నిహితులు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టారు.

### నివాళులర్పించిన వారిలో

ఏనుగుల కనకయ్య, మహేశ్వర్ రెడ్డి,జంగం అంజయ్య,వన్నెల రమణారెడ్డి, బోయిని ఎల్లేష్,నిమ్మ వినోద్ రెడ్డి,బత్తిని రామచంద్రం, పట్నం ప్రసాద్,సంబ లక్ష్మీరాజం,పులి లక్ష్మీపతి గౌడ్,కత్తెరపాక ఉమాకొండయ్య,చిందం రమేష్,గుంటి శంకర్,డబ్బు సృజన్ రెడ్డి,మహమ్మద్ అజ్జూ తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.
బూరుగుపల్లి గ్రామ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అతికం లచ్చయ్య గౌడ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు.

## శంషాబాద్ ముచ్చింతల్‌లో ఘనంగా మైల్ స్టోన్ సెలబ్రేషన్

**- ముఖ్య అతిథిగా భారత మాజీ క్రికెటర్ కపిల్ దేవ్, ఆర్టీసీ ఎండి సజ్జనార్, క్రీడల్లో ప్రవీణ్యం పొందే విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరిస్త**
**- ముఖ్య అతిథిగా భారత మాజీ క్రికెటర్ కపిల్ దేవ్, ఆర్టీసీ ఎండి సజ్జనార్, క్రీడల్లో ప్రవీణ్యం పొందే విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరిస్త**




**రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్)** విద్యార్థులు అన్ని భాషల్లో ప్రావీణ్యం ఉంటే ప్రపంచ స్థాయిలో జరిగే పోటీలలో సునాయాసంగా విజ యం సాధించవచ్చని భారత మాజీ క్రికెటర్ కపిల్ దేవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ శంషాబాద్ మండల పరిధిలోని ముచ్చింతల గ్రామంలో మంగళవారం జూపల్లి బాలమ్మ మెమోరియల్ మండల పరిషత్ హైస్కూల్లో సెలబ్రేషన్ కార్యక్రమానికి భారత మాజీ క్రికెటర్ కపిల్ దేవ్, తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్, డి ఆర్ డి ఎ సైంటిస్ట్ సతీష్ రెడ్డి, మై హోమ్ వైస్ చైర్మన్ జూపల్లి జగపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భారత మాజీ క్రికెటర్ కపిల్ దేవ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులందరూ అన్ని భాషల్లో ప్రావీణ్యం సంపాదించాలన్నారు. ఆదిశగ విద్యార్థులు ముందడుగు వేయాలని సూచించారు. పాఠశాల విద్యాభ్యాసం శిష్య విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యం పొందే విద్యార్థులకు తాము ఆర్థికంగా సహాయం అందించడానికి ఎల్లప్పుడు ముందుంటానని తెలిపారు. 800 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకొని పాఠశాలలో చేరడం తనకు చాలా చాలా సంతోషం కలిగించిందన్నారు. తన కృషి ఫౌండేషన్ తో పాటు జూపల్లి కుటుంబానికి చెందిన మై హోమ్ ఫౌండేషన్ వారు ముందుకు వచ్చి ఈ పాఠశాల ఏర్పాటుకు సహకరించడంతోపాటు అన్ని రకాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యా ప్రాప్తి ఎక్కువగా జరగడానికి తోడ్పడుతూ అందించడం ఎంతో ప్రశంసనీయమన్నారు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది ఎల్లవేళల కు షి చేస్తూ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పూర్తి స్థాయిలో ఉండేటట్టు చేయాలని కోరారు. తెలంగాణ ఆర్టీసీ ఎంపీ సజ్జనార్ మాట్లాడుతూ మై హోమ్ గ్రూప్ ఖుషి ఫౌండేషన్ తో కలిసి ముచ్చింతల గ్రామంలో ఇంత మంచి పాఠశాల ఏర్పాటు చేయడం చాలా ప్రశంసనీయమని కొనియాడారు. ఇంత పెద్ద ఎత్తున ఒక ఎడ్యుకేషన్ అభ్యర్థి చేసిన రామేశ్వరావు ఆయన సోదరుడు జగపతిరావు తో పాటు ఖుషి ఫౌండేషన్ చైర్మన్ భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ల కృషి అనితర సాధ్యమని కొనియాడారు. తన వంతు సహాయంగా ముచ్చింతల గ్రామానికి ఆర్టీసీ బస్సులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి విద్యార్థులు పాఠశాలకు రాకపోకలు సాగించడానికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. డి ఆర్ డి ఏ సైంటిస్ట్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థులకు రక్షణ రంగంలో ఇక్కడ తయారయ్యే యుద్ధ సామాగ్రి కోసం వివరిస్తూ డిఆర్డిఏ లో ఏర్పాట్లు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం తయారు చేయించిన యుద్ధ పరికరాలను తీసుకొని భారత సైనికులు ఇటీవల జరిగిన పాకిస్తాన్ యుద్ధంలో విజయం సాధించిన తీరు కోసం విద్యార్థులకు వివరించిన తీరు కూడా ఎంతో ప్రశంసనీయమన్నారు. మై హోమ్ వైస్ చైర్మన్ జూపల్లి జగపతిరావు మాట్లాడుతూ పాఠశాల ఏర్పాటు జరగడం చేరిన విద్యార్థులంతా మంచిగా విద్యను అభ్యసించడం ఇతర ప్రాంతాలను విద్యార్థులు అంతా ఈ పాఠశాలలో చేరడానికి ఉత్సాహం చూపుతూ అడ్మిషన్లు తీసుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన కపిల్ దేవ్ సంజనాలతో పాటు ఇతర ప్రముఖులను పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను కనీసం ఇద్దరు ముగ్గురు చొప్పున దత్తత తీసుకొని వారి విద్యాభ్యాసాన్ని ఖర్చులను స్కాలర్షిప్ అందజేసి వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారులు మండల విద్యాధికారి తో పాటు ముచింతల గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అలనాటి మేటి గాయకుడు రఫీ

హిందీ సినిమా రంగం 1950 నుండి 1970 కాలం మహమ్మద్ రఫీ యుగం అంటే అతిశయోక్తి గాదు. ఆయన ఉత్తర భారత ప్రముఖ నేపథ్య గాయకుడు. హిందీ సినీ చిత్ర సీమలో ఒకనాడు మకుటం లేని మహారాజుగా వెలిగాడు. కేవలం రఫీ పాటలతో వందల కొద్దీ చిత్రాలు విజయం పొందాయనేది నూటికి నూరుపాళ్లు నిజం. తన గాన మాధుర్యంతో ప్రేక్షకులను అలరించిన మహ్మద్ రఫీ 24 డిసెంబర్ 1924 పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించాడు. బాల్యంలో తమ గ్రామానికి వచ్చే ఫకీర్ల గానాన్ని రఫీ అనుకరించే వాడు. అలా చిన్నప్పుడే సంగీతంతో మక్కువ ఏర్పడింది. ఆ క్రమంలోనే ఉస్తాద్ బడే గులామ్ అలీ ఖాన్ వద్ద రఫీ సంగీత శిక్షణలో రాటు దేలాడు. అలా సినిమాల్లో పాటలు పాడడానికి 1944లో బొంబాయి వెళ్లాడు. 'గావ్ కీ గోరి' అనే హిందీ చిత్రంలో జి.ఎం.దురానీ తో కలిసి రఫీకి మొదటిసారి పాడే అవకాశం వచ్చింది. రఫీ పాడిన తొలి హిందీ గీతమిది. ఆ తర్వాత 1948లో గాంధీజీ హత్య జరిగినపుడు రఫీ 'సునో సునో ఏ దునియావాలో బాపూజీకి అమర్ కహానీ' పాటతో పాపులర్ అయ్యాడు. ఈ పాటకు భారత ప్రధాని నెహ్రూ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్నాడు. హిందీ సినిమా గాన జగత్తులో 1950 నుండి 1970 కాలం నిజంగా మహమ్మద్ రఫీ యుగం. రఫీ హిందీ, ఉర్దూ, మరాఠీ, తెలుగు భాషలలో పాటలు పాడాడు. 17 భాషలలో తన గానంతో అందరినీ అబ్బుర పరచాడు. రఫీ, లతా మంగేష్కర్ ల గాయక జోడీ, హిందీ నేపథ్య గాన చరిత్రలో కొత్త ఒరవడిని, రికార్డును సృష్టించింది. మహ్మద్ రఫీని వరించిన అవార్డులకు లెక్కేలేదు. కేంద్ర ప్రభుత్వంచే పద్మశ్రీ పురస్కారం, జాతీయ స్థాయిలో ఉత్తమ గాయకుడిగా అవార్డుతో పాటు పలు ఫిల్మ్ ఫేర్ అవార్డులు ఆయన్ని వరించాయి. హిందీతో పాటు 17 భారతీయ భాషల్లో 20వేలకు పైగా పాటలు పాడాడు. తొలితరం భారతీయ సినీ సంగీత సాగర ప్రయాణానికి దిక్సూచి లాంటి వాడు రఫీ. పృథ్వీరాజ్ కపూర్, రాజ్ కపూర్, రిషీ కపూర్ వంటి మూడు తరాల బాలీవుడ్ నటులకు స్వరాలు అందించిన ఘనత రఫీ సొంతం. తెలుగు విషయానికొస్తే...తండ్రి ఎన్టీఆర్, కొడుకు బాలకృష్ణకు ప్లేబ్యాక్ అందించారు రఫీ. నౌషాద్ కోసం రఫీ మొత్తం 149 పాటలు, బర్మన్‌తో కలిసి 37 చిత్రాలలో పని చేశాడు, శంకర్ – జైకిషన్ కోసం రఫీ మొత్తం 341 సంఖ్యలను (216 సోలో) పాడారు. కల్యాంజీ ఆనంద్జీ రఫీ స్వరంలో సుమారు 170 పాటలు కంపోజ్ చేశారు. రవితో , మదన్ మోహన్‌తో , ఓ.పీ.నయ్యర్‌తో, లక్ష్మీకాంత్ – ప్యారేలాల్‌తో, రోషన్, జైదేవ్, ఖయ్యూమ్, రాజేష్ రోషన్, రవీంద్ర జైన్, బాపి లాహిరి, సపన్ జగ్మోహన్ వంటి సంగీత దర్శకులందరికీ తరచూ పాడారు. ఉషా ఖన్నా , సోనిక్ ఒమి , చిత్రగుప్తా , ఎస్ఎన్ త్రిపాఠి , ఎన్. దత్తా మరియు ఆర్.డి బర్మన్ లాంటి సంగీత దర్శకులతో పని చేశాడు. అనేక ప్రైవేట్ ఆల్బమ్‌లను వివిధ శైలులు మరియు భాషలలో రికార్డ్ చేశాడు. గిన్నీస్ రికార్డు ప్రకారం భారతీయ భాషలలో 28,000 పాటలను రికార్డ్ చేసినట్లు పేర్కొన్నారు. రఫీ రెండు సినిమాల్లో నటించాడు. లైలా మజ్ను (1945) చిత్రంలో "తేరా జల్వా జిస్ నే దేఖా" మరియు జుగ్ను (1947) చిత్రంలో "వో అప్ని యాద్ దిలాన్ కో" పాటల కోసం తెరపై కనిపించాడు.1948 – స్వతంత్ర భారత మొదటి సాంవత్సరిక ఉత్సవాలలో రజత పతాకాన్ని జవహర్ లాల్ నెహ్రూ చేతుల ద్వారా ప్రదానం చేయ బడింది. 1967 – భారత ప్రభుత్వంచే పద్మశ్రీ బిరుదు ప్రదానం చేయ బడింది. 2001 – హీరో హోండా, స్టార్ డస్ట్ మేగజైన్ లద్వారా "బెస్ట్ సింగర్ ఆఫ్ ద మిలీనియం గౌరవ ప్రదానం. 2013 – సి ఎన్ ఎన్.. ఐ బి ఎన్ పోల్ లో గ్రేటెస్ట్ వాయిస్ ఇన్ హిందీ సినిమాగా ఎన్నికయ్యాడు. "చౌధవీం కా చాంద్ హో" , "తేరి ప్యారీ ప్యారీ సూరత్ కో", "చాహూంగా మై తుఝే సాంఝ్ సవేరే","బహారో ఫూల్ బర్సావో", "మై గావూ తుమ్ సోజావో", "ఖిలోనా జాన్ కర్", "క్యా హువా తేరా వాదా", ఇలా ఒక్కటేమిటి, రఫీ పాడిన ఎన్నో పాటలు చిరస్థాయిగా నిలిచిపోయే జ్ఞాపకాలుగా మిగిలి పోయాయి. తెలుగులో ఆయన పాడిన ప్రతి పాట ఆణిముత్యమే. 'భలే తమ్ముడు' చిత్రంలోని "ఎంతవారు కానీ వేదాంతులైనా కానీ", ఎన్టీఆర్ 'ఆరాధన'లో "నా మది నిన్ను పిలిచింది గానమై".. 'అక్బర్ సలీం అనార్కలి'లో ఆయన పాడిన "సిపాయి" పాట నేటికీ తెలుగు ప్రేక్షకుల్లో మనసుల్లో అలాగే నిలిచి వుంది. 1980 జూలై 31న శాశ్వత నిద్రలోకి జారుకున్నారు. ఆయన ఈ లోకాన్ని వదిలి వెళ్లి దాదాపు 40 ఏళ్లు దాటినా ఆయన స్వరం ప్రతిగుండెలో ప్రతిధ్వనిస్తూనే ఉంది. అందుకే భారతీయ సినీ సంగీత ప్రపంచంలో రఫీ అమర గాయకుడిగా నిలిచి పోయాడు.

# కింగ్ సైజ్ స్వాగతానికి 'కింగ్డమ్' సిద్ధం



గత సినిమాలు లైగర్, ది ఫ్యామిలీ స్టార్ ఫలితాలతో సంబంధం లేకుండా విజయ్ దేవరకొండ కింగ్డమ్ కు సాలిడ్ ఓపెనింగ్ దక్కనుంది. అడ్వాన్స్ బుకింగ్స్ తోనే ట్రెండింగ్ లోకి వచ్చేసిన ఈ ప్యాన్ ఇండియా మూవీ ఏపీ, తెలంగాణలో చాలా చోట్ల ఉదయం 7 గంటల నుంచే షోలు మొదలుపెట్టబోతున్నారు. మెయిన్ సెంటర్స్ లో ఇప్పటికే హౌస్ ఫుల్స్ కాగా అదనపు స్క్రీన్లు జోడించే పనిలో డిస్ట్రిబ్యూటర్లు బిజీగా ఉన్నారు. ఓవర్సీస్ రిపోర్ట్స్ ఎలా ఉన్నా ఇండియా టాక్ పది గంటలకే వచ్చేస్తుంది కాబట్టి అది కనక పాజిటివ్ ఉంటే మధ్యాహ్నం నుంచే అనూహ్యమైన పికప్ చూడొచ్చని ట్రేడ్ వర్గాల అంచనా ఇంత బజ్ వచ్చేందుకు కింగ్డమ్ విపరీతంగా ప్రమోషన్లు చేయలేదు. ట్రైలర్ కట్ ద్వారా ఒక ఇంటెన్స్ డ్రామాని చూపిస్తున్నామన్న హామీ ఇవ్వడం, అనిరుధ్ రవిచందర్ పాటలను సరైన పబ్లిసిటీతో జనాలకు చేరువ చేయడం, తిరుపతి హైదరాబాద్ ఈవెంట్ల ద్వారా రెండు రాష్ట్రాల ఫ్యాన్స్ ని సంతృప్తిపరచడం లాంటివి బజ్ పెరిగేందుకు దోహదపడ్డాయి. రెండు మూడు వాయిదాలు పడి కొంత ఆలస్యంగా వస్తున్నా సరే హైప్ విషయంలో కింగ్డమ్ సాలిడ్ గా ఉంటూ వస్తోంది. అన్నిటిని మించి మళ్ళీ రావా, జెర్సీ దర్శకుడిగా గౌతమ్ తిన్ననూరి బ్రాండ్ ఇప్పుడీ కింగ్డమ్ మీద మూవీ లవర్స్ లో ఆసక్తి కలిగేలా చేసింది. రేపీ సమయానికి కింగ్డమ్ తాలూకు రిపోర్టులు రివ్యూలు హోరెత్తిపోతాయి. హరిహర వీరమల్లు కోలుకునే సూచనలు పెద్దగా లేకపోవడం రౌడీ బాయ్ ఎలా వాడుకుంటాడో చూడాలి. లక్కీగా హాలీవుడ్, బాలీవుడ్ నుంచి చెప్పుకోదగ్గ పోటీ లేకపోవడం చాలా పెద్ద సానుకూలాంశం. పైగా ఆగస్ట్ 14 వరకు బాక్సాఫీస్ కు గ్యాప్ వస్తుంది. అప్పటిదాకా థియేటర్స్ ఫీడింగ్ కి కింగ్డమ్ ఒకటే శరణ్యం.

# హీరో, దర్శకుడు నన్ను ట్రై చేశారు

## నిత్యా మీనన్ షాకింగ్ కామెంట్స్



మల్టీటాలెంటడ్ యాక్టర్స్‌లో నిత్యా మీనన్ ఒకరు. అలామొదలైంది సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు ఆ తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో సినిమాల స్పీడ్ తగ్గించింది. స్లో అండ్ స్టడీగా సినిమాలు చేసుకుంటూ వెళుతుంది. 'అలా మొదలైంది' నుంచి 'భీమ్లా నాయక్' వరకూ విభిన్న పాత్రలతో ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ రీసెంట్‌గా తమిళ స్టార్ విజయ్ సేతుపతితో కలిసి సార్ మేడమ్ అనే చిత్రం చేసింది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు తెలియజేస్తుంది.నిత్యా మీనన్, విజయ్ సేతుపతి జంటగా నటించిన సార్ మేడమ్ చిత్రం తమిళంతో పాటు తెలుగులో కూడా విడుదల కాబోతోంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో, సత్య జ్యోతి ఫిల్మ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. ఆగస్టు 1న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఇప్పటికే ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో నిత్యా మీనన్ పాల్గొంది. ఈ సందర్భంగా పెళ్లిపై ఆమెకు ప్రశ్న ఎదురైంది. దానికి సమాధానంగా నన్ను విజయ్ సేతుపతి గారు, దర్శకుడు పాండిరాజ్ గారు చాలా ట్రై చేశారు" అని నవ్వుతూ చెప్పింది. అయితే ఇది కొంచెం డబుల్ మీనింగ్‌గా అనిపించడంతో వెంటనే విజయ్ సేతుపతి జోక్యం చేసుకొని.."సరిగ్గా చెప్పు.. వేరే అర్థాలు వస్తాయి!" అని అన్నారు. దీనిపై వెంటనే నిత్యా క్లారిటీ ఇచ్చింది. "అయ్యో, నేను అలా అనలేదు! పెళ్లి విషయంలో వాళ్లు నన్ను మోటివేట్ చేస్తూ ఉండేవాళ్లు అని చెప్పాలనుకున్నాను" అని వివరణ ఇచ్చింది. ఈ సంఘటనతో అక్కడున్నవారంతా తెగ నవ్వేశారు. ఇక ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది నిత్యా మీనన్ ఇప్పటివరకు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పలు హిట్ చిత్రాల్లో నటించి మంచి పేరు తెచ్చుకుంది. ఆమె 6 భాషల్లో మాట్లాడగలదనే టాక్ కూడా ఉంది. విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ ఇద్దరికీ తెలుగు ప్రేక్షకుల్లో భారీ ఫాలోయింగ్ ఉంది. అందుకే 'సార్ మేడమ్' సినిమా తెలుగులో కూడా మంచి రెస్పాన్స్ పొందే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది.

# భర్తను చితగ్గొట్టేస్తున్న లావణ్య త్రిపాఠి

ఏంటీ లావణ్య త్రిపాఠి.. భర్తను చితగ్గొట్టేస్తోందా? పాపం వరుణ్ తేజ్ అని జాలిపడకండి. ఇది ఆమె నిజ జీవితానికి సంబంధించిన విషయం కాదు. సినిమా సంగతి. పెళ్ళి తర్వాత సినిమాలు బాగా తగ్గించేసి, ఒక దశలో పూర్తిగా సినీ రంగానికి గుడ్ బై చెప్పేసినట్లు కనిపించిన లావణ్య.. కొంచెం గ్యాప్ తర్వాత 'సతీ లీలావతి' అనే సినిమాను మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలో సినిమాను మొదలుపెట్టిన లావణ్య.. తాను ప్రెగ్నెంట్ అని ప్రకటించే సమయానికే చకచకా సినిమాను పూర్తి చేసింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా నుంచి ఫస్ట్ టీజర్‌ను లాంచ్ చేశారు. ఇది భర్తను చిత్రహింసలు పెట్టే భార్య కథ కావడం విశేషం. మలయాళంలో పెద్ద హిట్టయిన 'జయ జయ జయ జయహే' సినమాను గుర్తు చేసేలా ఈ సినిమా టీజర్ సాగింది. 'శాకుంతలం' చిత్రంలో దుష్యంతుడి పాత్ర పోషించిన మలయాళ నటుడు దేవ్ పటేల్ 'సతీ లీలావతి'లో లావణ్య భర్త పాత్రలో నటించాడు. హ్యాపీగా పెళ్లి చేసుకున్న ఒక యువ జంట జీవితంలో వెంటనే కలహాలు మొదలవుతాయి. ఇలా గొడవ పడడం కంటే విడాకులు తీసుకుందాం అంటాడు భర్త. కట్ చేస్తే.. తర్వాతి రోజు అతను కుర్చీకి కట్టేయబడి ఉంటాడు. అలా అతణ్ని బంధించి చితక బాదేస్తుంటుంది భార్య. ఆ ఇంట్లో ఏదో జరుగుతోందని అనుమానం వ్యక్తం చేస్తూ బయటి నుంచి ఒక బ్యాచ్ ఇంట్లోకి రావడానికి ట్రై చేస్తుంటుంది. ఇంతకీ ఈ భార్య శాడిజానికి కారణమేంటి.. భర్తను ఎందుకలా బాదేస్తుంది.. ఈ విషయాలన్నీ సస్పెన్స్ అన్నమాట. ఈ మధ్య తెలుగు సినిమాల్లో బాగా నవ్వులు పండిస్తున్న తమిళ నటుడు వీటీవీ గణేష్ ఇందులో ఓ కీలక పాత్ర చేశాడు.



# సీరియల్ సుందరి ... అందాల ఆరబోత

**గుప్పెడంత మనసు సీరియల్ తో తెలుగు ఆడియన్స్ కి దగ్గరైంది కన్నడ నటి జ్యోతి రాయ్. ఆ సీరియల్ లో తల్లిపాత్ర వేసినా, సోషల్ మీడియాలో మాత్రం ఏ రేంజ్ లో ఫోటోలను వదులుతోంది. గ్లామర్ పిక్స్ తో కుర్రకారు మతులు పోగొడుతోంది. ఇంత అందం ఉంచుకొని ... తల్లి పాత్ర చేయడం ఏంటని అంతా ఆశ్చర్యపోతున్నారు. జోతిరాయ్ కి కన్నడలోనూ మస్త్ ఫాలోయింగ్ ఉంది. ప్రస్తుతం కిల్లర్ అనే మూవీలో హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేసింది.**



# రెహమాన్ దర్శనం చాలా ఖరీదు గురూ

ఈ మధ్య టాలీవుడ్ లో లైవ్ మ్యూజిక్ కన్సర్ట్స్ పెరుగుతున్నాయి. తమిళంతో పోలిస్తే మన దగ్గర తక్కువే కానీ ఇప్పుడు ట్రెండ్ మారుతోంది. దేవిశ్రీ ప్రసాద్, తమన్ లాంటి వాళ్ళు ఓవర్సీస్ లోనే కాదు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రదర్శనలు ఇచ్చేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. పేరు, ఆదాయం వచ్చే అవకాశం కావడంతో క్రమంగా వీటికి డిమాండ్ పెరుగుతోంది. ఇటీవలే అనిరుద్ రవిచందర్ చెన్నైలో ఒక ఈవెంట్ ప్లాన్ చేస్తే టికెట్ల కోసం ఒత్తిడి తట్టుకోలేక ఏకంగా వేదికను మార్చి మరో డేట్ ఎంచుకోవాల్సి వచ్చింది. ఇక అసలు విషయానికి వస్తే నవంబర్ 8 హైదరాబాద్ లో ఏఆర్ రెహమాన్ ఒక ఈవెంట్ చేయబోతున్నారు. ఇంకేం మ్యూజిక్ లెజెండ్ ని దగ్గర నుంచి చూడొచ్చని అనుకుంటున్నారా. కాకపోతే పర్సులు కొంచెం ప్రియంగా మారిపోతాయి. ఎందుకంటే టికెట్ రేట్లు చాలా ప్రీమియం గా ఉన్నాయి. గంటల తరబడి నిలుచుని చూడాలన్నా కనిష్టంగా 1800 రూపాయలు చెల్లించాల్సిందే. ఇది గోల్డ్ క్లాస్. లేదు కొంచెం మెరుగ్గా కావాలంటే ప్లాటినం 4 వేలు, ఎంఐపి 13 వేలు జంట టికెట్ కు కట్టాలి. లేదూ సౌకర్యం ఎక్కువగా కావాలంటే ఇద్దరికీ కలిపి 24 వేలు సమర్పించుకుంటే ఫేజ్ 3లో దగ్గర నుంచి చూడొచ్చు. ఫ్యాన్ పిట్ అని మరో రెండు సెక్షన్లున్నాయి. వీటిలో ఐదున్నర వేలు, పది వేలు టికెట్ రేట్లు. ఇవి కూడా స్టాండింగ్ సెక్షన్లే. మూడు నెలల తర్వాత జరిగే ఈవెంట్ కి ఇప్పుడు బుక్ చేసుకుంటేనే మన సీట్లు రిజర్వ్ అవుతాయి. ఏడేళ్ల క్రితం ఇదే హైదరాబాద్ లో రెహమాన్ కన్సర్ట్ చేసినప్పుడు, అంతకు ముందు ఇళయరాజా నిర్వహించినప్పుడు కూడా ఇంత భారీ రేట్లు లేవనేది సంగీత ప్రియుల కామెంట్. అయినా సరే ఇంత పెట్టి వెళ్ళేవాళ్ళు లేకపోలేదు.

# శృతి మించిన ఫ్యాన్స్ ప్రవర్తన.. శివన్న ఖండన



కన్నడ నటి రమ్యకు దర్శన్ అభిమానుల నుంచి వస్తున్న బెదిరింపులు కొత్త మలుపులు తిరుగుతున్నాయి. తనను సోషల్ మీడియాలో చాలా అసభ్యంగా తిడుతున్నారంటూ ఆవిడ ఇచ్చిన కంప్లయింట్ పట్ల పోలీసులు ప్రస్తుతం విచారణ చేస్తున్నారు. స్టార్ హీరో దర్శన్ చేతిలో హత్యకు గురైన రేణుకస్వామి కేసు గురించి ఇటీవలే రమ్య పెట్టిన పోస్టుకి అతని ఫ్యాన్స్ అతిగా స్పందించారు. ఏకంగా చంపే స్థాయిలో బెదిరింపులకు దిగారు. బెయిలు మీదున్న దర్శన్ ప్రస్తుతం షూటింగ్స్ రీ స్టార్ట్ చేసే ప్లాన్ లో ఉన్నాడు. దీని మీద కొందరు కోర్టుకు వెళ్లగా ఇందుకు సంబంధించిన వాదోపవాదాలు ఇంకా జరగాల్సి ఉంది. ఇదిలా ఉండగా రమ్య మీద జరుగుతున్న దాడిని సీనియర్ స్టార్ శివరాజ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. గౌరవించాల్సిన ఆడవాళ్ళ పట్ల ప్రవర్తించే తీరు ఇది కాదని, ఎట్టి పరిస్థితుల్లో వీటిని సహించేది లేదని, రమ్యకు తాను బాసటగా ఉంటానని ప్రకటించారు. సామాజిక మాధ్యమాలను ఇలా దుర్వియోగం చేసే వాళ్ళు ఎవరైనా సరే శిక్షకు అర్హులవుతారని పేర్కొన్నారు. ఈ మధ్య థగ్ లైఫ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో కమల్ హాసన్ కు సపోర్ట్ చేసినందుకు శివరాజ్ కుమార్ మీద కూడా ట్రోలింగ్ జరిగింది. దానికి బాధితుడిగా ఉన్న శివన్న ఇప్పుడు రమ్యకు మద్దతుగా నిలవడం పట్ల మూవీ లవర్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్ పెద్దిలో నటిస్తున్న శివరాజ్ కుమార్ శాండల్ వుడ్ లో అత్యంత అనుభవమున్న సీనియర్ స్టార్. ఆయనకే ఇబ్బందులు తప్పలేదంటే రమ్యలాంటి వాళ్లకు ఎదురు కావడంలో ఆశ్చర్యం లేదు.



## ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన
# ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) పట్టణంలోని ఒకటవ వార్డు వియ్యం పల్లి నందు గ్రీన్ ప్యానెల్ కంపెనీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. సుపరిపాలనలో తొలి అడుగు ప్రజల వద్దకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని అడిగారు.కూటమి ప్రభుత్వంలో సంక్షేమ ఒకవైపు,అభివృద్ధి మరోవైపు పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ పేట బాలాజీ రెడ్డి, కంఠ రమేష్,కాసరం రమేష్, వియ్యం పల్లి టిడిపి నాయకులు సన్నీ, రామకృష్ణ,లక్ష్మణ్, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్‌లో అనిశాకు చిక్కిన
# అవినీతి తిమింగలం అనిల్ కుమార్ ఇంజినీర్

- లంచం అడిగితే 9154388954 కు ఫిర్యాదు చేయండి : కరీంనగర్ ఏసిబి డీఎస్పీ విజయ్ కుమార్
- రూ.7 వేలు లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుబడ్డ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) జగిత్యాల పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో కోరుట్ల కు చెందిన వెంకటేష్ అనే కాంట్రాక్టర్ ఎల్లమ్మ టెంపుల్ రూ. 13.80 లక్షల పనులు, ఆర్డీవో ఆఫీస్ రూ. 4.50 లక్షల పనులు, కమ్యూనిటీ హాల్ కోసం రూ. 5 లక్షల పనుల క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ కోసం నాలుగేళ్లుగా తిరుగుతున్నారని కాంట్రాక్టర్ వెంకటేష్ తెలిపారు.జగిత్యాల జిల్లాలో పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పనిచేస్తున్న అనిల్ కుమార్, కాంట్రాక్టర్ వెంకటేశంతో రూ.23 లక్షల బిల్లుల కోసం రూ.18,000 లంచం డిమాండ్ చేసి చివరికి రూ.10,000 కు ఒప్పందం కుదుర్చుకొని మొదటగా రూ.3000 అనిల్ తీసుకున్నారని తెలిపారు.మిగతా రూ.7000 లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ విజయ్ కుమార్ తన బృందంతో కలిసి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అనిల్ కుమార్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొన్నారని తెలిపారు.

### లంచం అడిగితే 9154388954 కు ఫిర్యాదు చేయండి : కరీంనగర్ ఏసిబి డీఎస్పీ విజయ్ కుమార్

ప్రజలు అధికారులకు లంచాలు ఇవ్వొద్దని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ సూచించారు.ఎవరైనా లంచం అడిగితే భయపడకుండా ఏసీబీకి ఫోన్ చేయాలని తెలిపారు. 1064 ఏసిబి టోల్ ఫ్రీ నంబర్ కు కాని, కరీంనగర్ ఏసిబి డీఎస్పీ విజయ్ కుమార్ నంబర్ 9154388954 కు కాని సమాచారం అందిస్తే అవినీతి తిమింగలాల పని పడతామని తెలిపారు.ఏసీబీకి ఫిర్యాదు చేస్తే తర్వాత తమ పనులు కావేమోనని పలువురు భయపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అధికారులు తెలిపారు. ఎలాంటి భయం వద్దని, సదరు పని పూర్తయ్యే వరకు బాధితులకు ఏసీబీ అండగా ఉంటుందని అధికారులు భరోసా ఇస్తున్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## ప్రజల కోసం పోరాటం చేసేది
# బీఆర్ఎస్ పార్టీ మాత్రమే

## - కాంగ్రెస్ అంటేనే మోసం - అక్కెనపల్లి కరుణాకర్

- మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు : అక్కెనపల్లి కరుణాకర్ బీఆర్ఎస్ లో చేరిక



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ ఆధ్వర్యంలో, మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపెల్లి కరుణాకర్ సహా పలువురు మాజీ సర్పంచులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ,సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామని హామీ ఇచ్చి మాట మార్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ బకాయిల కోసం డిమాండ్ చేసిన సర్పంచులను అక్రమ అరెస్టులు చేసి, పోలీసుల హింసకు గురి చేయడం దారుణమన్నారు.ఆరు గ్యారెంటీలు, ఉద్యోగాల హామీలు, పింఛన్ పెంపు అన్నీ మోసమేనని పేర్కొంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. "ప్రజల కోసం పోరాటం చేస్తుంది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని, కాంగ్రెస్ అంటేనే మోసం అని అక్కెనపల్లి కరుణాకర్ ఆరోపించారు.ద

## రాజన్న నిత్యాన్నదానానికి లక్ష రూ.1లక్ష విరాళం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) హన్మకొండ వాస్తవ్యులైన పావని - ప్రతాప్ దంపతులు బుధవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదానం ట్రస్ట్ కు రూ.1లక్ష విరాళంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి.శ్రవణ్ కుమార్,డొనేషన్ కౌంటర్ క్లర్క్ రుద్ర సమీర లకు అందజేశారు. ఈ సందర్భంగా అన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు కార్యనిర్వహణాధికారి రాధాభాయి ధన్యవాదాలు తెలియజేశారు.

# బోయిన్ పల్లి డివిజన్లో అడుగు కోక గుంత,నడిచేదెలా:ముద్దం

- ప్యాచులతో మ్యాచ్ ఆడుతుంది ఎవరు.?
- వారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు రోడ్లన్నీ గుంతలే
- అధికారంలో లేకపోయినా, అధికారులతో మరమ్మతులు చేయిస్తున్న కార్పొరేటర్ ముద్దం
- ఆయన దర్బార్ లో రోజుకు పదిమంది గుంతలపై ఫిర్యాదులు



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్ మహానగరంలో ప్రధాన రహదారులు అంతర్గత రోడ్లు గుంతలతో దర్శనమిస్తాయి.నగరంలో రోడ్లపై గుంతలు పెద్ద సమస్యగా మారాయి.వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకారణంగా రోడ్లు దెబ్బతిన్నాయి.ప్రతి రెండు మూడు మీటర్లకు గుంతలు ఏర్పడి, వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదురుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.అదిగాక సిటిలో సమయానికి ఆఫీస్ లకు వెళ్లాల్సిన ఉద్యోగస్తులు, ప్రజలకు రోడ్లపై గుంతల పెరిగిపోవడంతో ప్రయాణం నరకంగా మారింది.మరో విషయం ఏమిటంటే వర్షాలు కురిసినప్పుడు గుంతలలో నీరు చేరి,ఎక్కడ గుంత ఉందో తెలియక ప్రాణం మీదికి తెచ్చుకుంటున్నారు నెటిజన్లు.వర్షం పడ్డప్పుడు రోడ్లపై నీరు బాగా చేరి ఇసుకతో పాటు గుంతలు కారణంగా వాహనదారులు అదుపు తప్పి కిందపడిపోవడం, ఒక్కోక్క సారి అయితే ప్రాణాలు సైతం గాల్లో కలిసిపోతున్న వైనం.ఇది కేవలం మహానగరంలో ప్రధాన రహదారులు అంతర్గత రోడ్ల పరిస్థితి.కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో సైతం గత వారం రోజులుగా ఇదే తరహాలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు.ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి వాసులకు, ప్రయాణికులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిన్న జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్,సిబ్బందితో కలిసి మల్లికార్జున్ నగర్లో గుంతలు మూశారు.అలాగే ఆయన అధికారులతో మాట్లాడుతూ దయచేసి "ప్యాచులతో మ్యాచ్ ఆడద్దన్నారు.ఒక నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణం మీదికి ప్రమాదం చోటు చేసుకుంటుందన్నారు.అలాగేడివిజన్లో నిన్న ఒక్క రోజే ప్రధాన గుంతలను కాంక్రీటుతో నింపి, వాహనదారుల ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి సీనియర్ నాయకుడు చందు,జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని ప్రతిబింబించేలా
## "హరిహర వీరమల్లు" సినిమా చిత్రీకరణ

- భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్
- బిజెపి ఆధ్వర్యంలో "హరిహర వీరమల్లు" సినిమా ఉచిత ప్రదర్శన




వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం "హరిహర వీరమల్లు" సినిమా ఉచిత ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు ప్రదర్శనలను ఉచితంగా ప్రదర్శించగా,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై,వీక్షించారు.ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ, "సనాతన ధర్మాన్ని ప్రతిబింబించేలా,హిందూ ఐక్యతకు చాటే దిశగా హరిహర వీరమల్లు సినిమాను చక్కగా చిత్రీకరించారని హైందవ ధర్మంలోని సారాంశాన్ని పట్టణ ప్రజలకు అందించాలనే ఈ సినిమాను ఉచితంగా ప్రదర్శించడం జరిగిందని, బిజెపి కార్యదర్శి బచ్చు వంశీ సౌజన్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది" అని తెలిపారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రతాప రామకృష్ణ ఉచిత సినిమా టికెట్లను ప్రజలకు అందించి, కేక్ కట్ చేసి సినిమా ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు కట్టుబొట్టు నేర్పించి, హిందూ ఐక్యతకు అందరూ ముందడుగు వేయాలి" అని పిలుపునిచ్చారు.సినిమా ప్రదర్శన స్పాన్సర్ బచ్చు వంశీ మాట్లాడుతూ, "నేను ఈ సినిమా చూసిన వెంటనే ప్రతి హిందువుకు చూపించాలని తపనతో నాలుగు షోలు ఉచితంగా ప్రదర్శించడానికి సహకరించాను. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన శివరామకృష్ణ థియేటర్ యాజమాన్యం,బిజెపి పట్టణ కార్యవర్గం,సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు" తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కళికోట సూరమ్మ చెరువు కాల్వల
# పనులు త్వరలో ప్రారంభం

- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గంలోని భీమారం మండలంలో బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కళికోట సూరమ్మ చెరువు కుడి, ఎడమ కాల్వల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. సమావేశంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. గతంలో నిలిచిపోయిన 3 ఎకరాల భూ సేకరణ సమస్య పరిష్కరించబడింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాజెక్టును ప్రాధాన్యతతో కొనసాగిస్తూ, 350 కోట్ల బడ్జెట్ కేటాయించిందని చెప్పారు.కాల్వల నిర్మాణానికి 500 ఎకరాల భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేసి, మొదటి దఫా కోసం 10 కోట్లు విడుదలయ్యాయి. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత భీమారం, మేడిపల్లి, కథలాపూర్ మండలాల ప్రజలకు నీటిపారుదల సౌకర్యం అందుతుందని ఆయన పేర్కొన్నారు

## గుడి వెలుగులపల్లిలో
# శ్రీ నీలకంఠ స్వామి పునఃప్రాణ ప్రతిష్ఠ

- తూడి లచ్చన్న హాజరు...! ప్రత్యేక పూజలు నిర్వహణ..!!



గంగాధర,(ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు మండలం,గుడి వెలుగులపల్లి గ్రామంలో బుధవారం శ్రీ స్వయంభు నీలకంఠ స్వామి పునఃప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా టీ ఎల్ యువసేన అధినేత,ప్రముఖ సామాజిక వేత్త తూడి లచ్చన్న హాజరై,ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, టీ ఎల్ యువసేన కార్యకర్తలు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రైతులకు ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.బుధవారం నూకలమర్రి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోదామును ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఇందిర మహిళ శక్తి పథకంలో విఘ్నేశ్వర గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల గోదాం, ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను కూడా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పక్షాన సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయని, ఎరువులు, విత్తనాల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలంలో సహకార సంఘాల బకాయిలు రద్దు చేసి, ఉచిత విద్యుత్, మద్దతు ధర వంటి పథకాలతో రైతుల అభివృద్ధికి పునాది వేసారని గుర్తుచేశారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులకు ఒకే టోకెన్‌లో రుణమాఫీ, సన్నం వడ్లకు బోనస్, రైతు భరోసా వంటి పథకాలతో రూ.1 లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు వివరించారు. ఇటీవల చందుర్తి మండలం నర్సింగాపూర్, కోనాయపల్లి గ్రామాల్లో మహిళ సంఘాల ఎరువుల దుకాణాలు ప్రారంభించామన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో రూ.21 వేల కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు.నూకలమర్రి గ్రామంలో కొత్త సబ్‌స్టేషన్ మంజూరు చేసి, ప్రతి గ్రామంలో మహిళా సంఘ భవనాలు నిర్మించనున్నట్లు హామీ ఇచ్చారు.

### ఇందిరమ్మ ఇల్లు పరిశీలన

అనంతరం ఆయన నూకలమర్రి గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు దివ్య ఇంటిని సందర్శించారు. తన ఇంటి కల నిజం చేసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషికి లబ్ధిదారు దివ్య కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో ఎఎంసీ ఛైర్మన్ రొండి రాజు, ఫ్యాక్స్ ఛైర్మన్ తిరుపతి, కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంథని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరణ.




మంథని ( ప్రశ్న న్యూస్) ఐటీ%ఒ%ఈసీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకుమంథని వ్యవసాయ మార్కెట్ కమిటీలు నూతన పాలకవర్గ సభ్యులు తమ పదవీ బాధ్యతలు అధికారికంగా స్వీకరించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న , వైస్ చైర్మన్ ముసకుల ప్రశాంత్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు తమ బాధ్యతలను చేపట్టారు.మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూమన ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుమేమందరం కలిసికట్టుగా రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూస్తామని వారు అన్నారు.ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా మేమందరం అందుబాటులో ఉంటామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా రైతుల కష్టాలను తీరుస్తామని వారికి మేము వెన్నుంటి ఉంటామని వారికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని అన్నారు.వ్యవసాయం మన దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది. రైతు సంక్షేమమే అభివృద్ధికి దారి తీసే మార్గం. రైతులకు మద్దతుగా నిలిచే బాధ్యత మాది అని అన్నారు.మా నూతన పాలకవర్గం రైతుల పక్షాన నిలబడతాం, గిట్టుబాటు ధరలు, మద్దతు ధరల అమలులో పూర్తిగా నిబద్ధత చూపుతాం.గ్రామీణ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా రైతు, కార్మిక, సామాన్య ప్రజల శ్రేయస్సు కోసం మేమందరం పనిచేస్తామని వారి తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, కుల సంఘ నాయకులు, రైతు సంఘం నాయకులు రైతులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ వినియోగంతో ప్రాణాంతక వ్యాధులు



- ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో హార్మోన్ల సమతుల్యత లోపిస్తుంది
- రోజురోజుకు పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం
- ప్లాస్టిక్ బాటిళ్లు, బాక్సుల వినియోగంతో ప్రాణాంతక వ్యాధులు
- అవగాహన కల్పించడంలో విద్య, వైద్యశాఖలు విఫలం
- ముక్తసరిగా ముగిస్తున్న పేరెంట్స్ సమావేశాలు
- ప్లాస్టిక్ వస్తువులు కొనుగోలు చేసి అనారోగ్యాన్ని కొంటున్నారు
- ప్లాస్టిక్ తో సంక్రమించే అనర్థాలపై అవగాహణ కల్పించాలి

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** నిద్రలేచింది మొదలు పడుకునే వరకు మన జీవనంలో ప్లాస్టిక్ వినియోగం ఒక భాగమైపోయింది. ప్రతిది ప్లాస్టిక్‌తో చేసిన వాటినే వినియోగిస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు ప్లాస్టిక్ బాటిళ్లు, బాక్స్‌లనే వాడుతున్నారు. ప్లాస్టిక్ బాక్స్‌ల్లో పెట్టిన వేడి వేడి ఆహర పధార్థాలు కొన్ని గంటలోనే ప్లాస్టిక్ లో ఉండే రసాయనాలు ఆహారంలో కలిసి క్యాన్సర్ మహమ్మారికి దారితీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంత ప్రమాదకరమైన ప్లాస్టిక్ బాటిళ్లు, బాక్స్‌లను కొనుగోలు చేసి అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. ప్లాస్టిక్ తో వచ్చే అనర్థాలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావడంలో విద్యా, వైద్యశాఖలు విఫల మవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. చూసేందుకు రంగు రంగుల డిజైన్లతో ఎంతో ఆకర్శనీయంగా కార్టూన్ క్యారెక్టర్స్, గ్లిట్టర్ ఎఫెక్ట్స్‌తో పిల్లలను ఆకట్టుకునే విధంగా ప్లాస్టిక్ బాటిళ్లు, లంచ్ బాక్స్‌లు మార్కెట్లో తలుక్కు మంటున్నాయి. ప్రతి విద్యార్థి బ్యాగుల్లో ప్లాస్టిక్ బాటిళ్లు, బాక్స్‌లే దర్శనమిస్తున్నాయి. విద్యార్థులు ఆకట్టుకునే విధంగా ఆకర్షణీయంగా ప్లాస్టిక్ బాటిళ్లను తయారు చేసి మార్కెట్‌లోకి వదులుతుండడంతో వీటి అమ్మకాలు ఊహించని స్థాయికి చేరుకున్నాయి. పలు రకాల వెరైటీలు, తక్కువ ధర, బరువు తక్కువగా కనిపించే ప్లాస్టిక్ బాటిళ్ల వైపే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఆకర్షితులై ప్రాణాంతకమైన రోగాలను కొనితెచ్చుకుంటున్నారు. అనారోగ్యంతో పాటు పర్యావరణానికి హాని కలిగిస్తాయని తెలిసినను విద్యావంతులు, ఉన్నత వర్గాలు సైతం వీటి వినియోగాన్ని వదలకపోవడం గమనార్హం. ప్లాస్టిక్ వినియోగం మనిషి జీవితంలో భాగమైపోయింది. పిల్లలు పాఠశాలలకు వెళ్లాలన్నా, పెద్దలు విధులకు హాజరు కావాలన్నా టిఫిన్, లంచ్ బాక్సులు, వాటర్ బాటిల్స్ అన్నీ ప్లాస్టిక్‌వే ఉండడం గమనార్హం. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉదయం ప్లాస్టిక్ బాక్సులలో ప్యాక్ చేసిన ఆహారం, మధ్యాహ్నం పిల్లలు భోజనం చేసే సమయానికి ఆహారంలో చాలా తేడా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. రసాయనాలు కరిగి విషపూరితమయ్యే ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, లంచ్ బాక్సులతో ప్రమాదమని తెలిసిను మార్కెట్‌లో దొరికే రకరకాల డిజైన్లు చూసి విద్యార్థులు వాటిపై మోజుపడి కొనుగొలు చేస్తున్నారు. ప్లాస్టిక్ వస్తువులను కొనుగోలు చేస్తే రోగాలను కొనుగోలు చేసినట్టేనని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మరిగించిన వాటర్‌ను, అత్యంత శీతలమైన పదార్థాలను ప్లాస్టిక్ పాత్రలలో నింపితే సుమారు 90శాతం కెమికల్స్ అందులో కరిగి ఆ పదార్థాలను విషపూరితం చేస్తాయని దీంతో రోగాలు శరీరాన్ని కబళిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే ప్లాస్టిక్ బాటిళ్ల వ్యర్థాలు భూమిలో కరగాలంటే కనీసం 450 ఏళ్ల సమయం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. వీటి వినియోగం ఆరోగ్యానికే కాక పర్యావరణానికి ప్రమాదకరం. పాఠశాలలు, కళాశాలలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సామాజిక వేత్తలు, ప్రభుత్వ అధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రకృతి ప్రేమికులు సూచిస్తున్నారు. ప్లాస్టిక్‌తో ప్రాణాంతక వ్యాధులు ప్లాస్టిక్‌లో బిస్ఫినాల్-ఏ (బీపీఏ), మైక్రో ప్లాస్టిక్స్ అనే రసాయనం అధికంగా ఉండటంతో కొద్ది మోతాదులోనైనా శరీరంలో చేరే ప్రమాదం ఉంది. దీంతో హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. శరీరంలోని గ్రంథులపై ప్రభావం చూపి వాటి పనితీరును మందగిస్తుంది. జీర్ణ సంబంధిత వ్యాధులు సంక్రమిస్తాయి. అతిశీతలం, అధిక వేడి పదార్థాల కోసం వీటిని వినియోగిస్తే పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రధానంగా ప్లాస్టిక్ వినియోగంతో క్యాన్సర్ మహమ్మారి కాటేసే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్‌ను ఇలానే వినియోగిస్తే 2030 నాటికి మన రాష్ట్రంలో 27 శాతం మంది క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు, మేధావుల గణాంకాలు హెచ్చరిస్తున్నాయి. ప్రధానంగా అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 25 ఏళ్ల లోపు పిల్లలు, యువతలోను ప్లాస్టిక్ వినియోగంచడంతో కలిగే అనర్థాలు ప్రాణాంతక వ్యాధులకు గురి చేస్తున్నాయి. గత 10 ఏళ్ల నుంచి రోజు రోజుకు పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వినియోగం అధికమవడమే ఇందుకు ప్రధాన కారణంగా వైద్యులు సూచిస్తున్నారు.

### తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి

పిల్లలకు టిఫిన్ బాక్స్‌లు, వాటర్ బాటిళ్ల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి లేదంటే భయంకర రోగాలతో ప్రమాధం పొంచి ఉంది.

వేడి ఆహార పధార్థాలను ప్లాస్టిక్ డబ్బాలలో ఉంచడం ద్వారా రుచి, వాసన కోల్పోడంతో పాటు కొన్ని రకాల విష పదార్థాలు ఏర్పడి చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. నాణ్యత ప్రమాణాలు తక్కువగా ఉండే వాటర్ బాటిళ్లు, లంచ్ బ్లాక్స్‌లు వాడటంతో అందులోని కెమికల్స్ పొరలుగా ఆహారంలో కలిసి ప్రాణాంతక వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజారోగ్యంపై అత్యంత ప్రభావం చూపే ప్లాస్టిక్ వస్తువులపై అవగాహణ కల్పించడమే కాక ప్లాస్టిక్ వాడకాని పూర్తి స్థాయిలో నిషేధించాలని పలువురు కోరుచున్నారు.

# రియల్ మోసం

- నిబంధనలకు పాతర వేసిన రియల్ వ్యాపారులు
- ప్రభుత్వ నిబంధనలకు తూట్లు
- వెంచర్ పేరుతో జనాలకు కుచ్చుటోపి
- రియల్ఎస్టేట్ వ్యాపారం పేరుతో పచ్చని పొలాలకు మంగళం
- పొలంలో ప్లాట్లు చేసి వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ, పురపాలక శాఖ అధికారులు



**రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పంట పొలాలను కన్వర్షన్ చేయకుండా ప్లాట్లు చేసి వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు భిన్నంగా వ్యవహరిస్తూ ప్రజలకు కుచ్చుటోపీ పెడుతున్నారు. ఎలాంటి కన్వర్షన్ లేకుండా యథేచ్ఛగా ప్లాట్లు వేసి అమ్మకాలు చేస్తున్నారు. సర్వేనెంబర్ 687, 690, 777లో రెండు ఎకరాల 36 గుంటల పట్టా భూమిలో వెంచర్ చేసి జనాన్ని మోసం చేస్తున్నారు. వెంచర్ లో ఎలాంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయకుండానే ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకొని పంట పొలాలలో చేసిన వెంచర్ లోని ప్లాట్లను అమ్మి సొమ్ము చేసుకొని కోట్లు గడిస్తున్నారు. వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేసిన జనం ఇళ్లు నిర్మాణం చేసుకోవాలంటే పురపాలక సంఘం నుంచి ఎలాంటి అనుమతులు దొరకడం లేదు. ప్లాట్లు కొనుగోలు చేసిన అనంతరం వాటికి ఎలాంటి అనుమతులు లేవని తెలిసి రియల్ మోసం గురూ అంటు జనం నెత్తినోరు కొట్టుకుంటున్నారు. రియల్ వ్యాపారంపై ప్రజా ప్రశ్న ప్రత్యేక కథనం.**

**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో రియల్ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలు అన్న చందంగా సాగుతుంది. మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. రియల్ వ్యాపారం వలన ప్రభుత్వానికి ఆదాయం పెరగడంతో పాటు కిష్టాపూర్ ప్రాంతం అభివృద్ధి చెందడం అందరికి సంతోషదాయకమే. రియల్ వ్యాపారులు నిబంధనల మేరకు నడుచుకుంటే మంచిదే. వారి పెట్టిన పెట్టుబడితో పాటు ఆదాయం వస్తుంది. కోనుగోలు చేసిన వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ రియల్ వ్యాపారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు విన్పిస్తున్నాయి.

### పాటించాల్సిన నిబంధనలు..

పొలం లేదా స్థలం కోనుగోలు చేసిన తర్వాత ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా పొలాన్ని కన్వర్షన్ చేసేందుకు ప్రభుత్వానికి నిబంధనల మేరకు పీజు చెల్లించాలి. వెంచర్లో రోడ్లతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించాలి. వెంచర్ ప్లాన్ సంబంధిత అధికారుల వద్ద నుంచి అనుమతి పొందాలి. ప్రభుత్వ నిబంధనల మేరకు వెంచర్ లో మౌళిక సదుపాయాలతో పాటు ఇతరాత్ర అవసరాల కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించి సంబంధిత శాఖ అధికారులకు లేఅవుట్ కు పీజు చెల్లించిన అనంతరం అనుమతి పొందాలి. కానీ కిష్టాపూర్ గ్రామంలో రియల్ వ్యాపారి ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పచ్చని పంట పొలాలను కన్వర్షన్ చేయకుండ లక్షలకు లక్షలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. తీరా ఇల్లు నిర్మాణం చేసుకుంటే అనుమతి దొరక్క నానా ఇబ్బంది పడుతున్నామని లబ్ధిదారులు అందోళన వ్యక్తం చేసే అవకాశం ఉంది.

### ప్రభుత్వానికి లక్షలలో నష్టం..

కిష్టాపూర్ గ్రామానికి చెందిన వేముల వెంకట కృష్ణారెడ్డి గుట్టు చప్పుడు కాకుండ రియల్ వ్యాపారం చేస్తున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా ల్యాండ్ కన్వర్షన్ లేకుండా ఫీజు చెల్లించకుండనే పంట పొలాలను వెంచర్ పేరుతో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. కొంత మంది రియల్ వ్యాపారులు కేవలం కన్వర్షన్ పీజు చెల్లించి ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు పొందామంటు బిల్డప్ ఇస్తున్నారు. కన్వర్షన్ ఫీజు చెల్లించడంతో పాటు సంబంధిత అధికారులకు అమ్యామాలు అందడంతో రెవిన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. రియల్ రంగంలో వ్యాపారం చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కోట్లకు పడగలెత్తారు కొంతమంది రియల్ వ్యాపారులు. వ్యాపారం చేసుకుంటూ అభివృద్ధి చెందడం శుభపరిణామే కానీ ప్రభుత్వాన్ని చెల్లించాల్సిన పీజులు చెల్లించకుండ, పంట పొలాలలో ప్లాట్లు చేసి క్రయ విక్రయాలు జరిపి దర్జాగా సోమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, పురపాలక సంఘం అధికారులు రియల్ వ్యాపారుల వెంచర్లపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు. మరి అధికారులు ఏలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# కేపీహెచ్‌బీలో ఎకరం రూ.68 కోట్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు (కేపీహెచ్‌బీ) కాలనీలో ఓపెన్ ప్లాట్ల ధర రికార్డు స్థాయిలో పలికింది. కేపీహెచ్‌బీ ఫోర్త్ ఫేజ్‌లో కమర్షియల్ అవసరాలకు వాడుకునే భూమి ఎకరా స్థలాన్ని రూ. 65.34కోట్లకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు ఆన్‌లైన్ వేలం ద్వారా కొన్నారు. హౌసింగ్ బోర్డు అధికారులు బుధవారం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో మొత్తం 11 బిడ్లు దాఖలయ్యాయి. ఇందులో నలుగురు బిడ్డర్లు వేలం ప్రక్రియలో పాల్గొన్నట్టు హౌసింగ్ బోర్డు అధికారులు తెలిపారు.

## రష్యాను వణికించిన భారీ భూకంపం

**రిక్టర్ స్కేల్ పై 8.8 తీవ్రత నమోదు**

**సునామీ హెచ్చరికలు జారీ**

**జపాన్ కు కూడా...**




**రష్యా (ప్రశ్న న్యూస్):** రష్యాను భారీ భూకంపం కుదిపేసింది. బుధవారం ఉదయం అత్యంత శక్తివంతమైన ఎర్త్ క్వేక్ సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్ పై 8.8గా నమోదైంది. భూ ప్రకంపనల చరిత్రలోనే ఇది ఆరో అత్యంత శక్తివంతమైన భూకంపంగా రికార్డైంది. రష్యాలోని కామ్ చట్కా ద్వీపంలో ఇది ఏర్పడింది. 1906లో ఈక్వెడార్‌లో, 2010లో చిలీలో ఇదే స్థాయిలో భూకంపం వచ్చినట్టు శాస్త్రవేత్తలు వెల్లడించారు. కామ్ చట్కాలో ఎర్త్ క్వేక్ కారణంగా రష్యా, జపాన్, అమెరికా తీరాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో హవాయి ద్వీపంలో అలర్ట్ ప్రకటించారు. స్థానిక వైకిక్కి బీచ్‌లో ఉన్న పర్యాటకులు అక్కడి వెళ్లిపోయారు. కార్లలో వచ్చిన వారంతా తమ వాహనాలను తీసుకుని సేఫ్ ప్లేస్ కు చేరుకున్నారు. మరోవైపు, ఫిలిప్పీన్స్, ఇండోనేషియాల్లో కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. చిన్న పాటి అలలు ఆ తీరాలను తాకే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు.అలల కారణంగా జపాన్ తీరానికి పెద్ద పెద్ద తిమింగలాలు కొట్టుకొచ్చాయి. చీబాలోని తతయేమా తీరానికి అవి వచ్చాయి. ఉత్తర జపాన్‌లో ఉన్న ఇషినోమాకి తీరం వద్ద సుమారు 50 సెంటీమీటర్ల ఎత్తులో అలలు ఎగిసిపడ్డాయి. చిబా ప్రావిన్సులోని కుజుకురి బీచ్ వద్ద ఉన్న నదిలోకి సునామీ అలలు వస్తున్న వీడియోలు వైరల్ గా మారాయి. ఇదిలా ఉంటే.. సునామీ హెచ్చరికల కారణంగా జపాన్ లోని ఫుకుషిమా కేంద్రాన్ని తాత్కాలికంగా ఖాళీ చేశారు. అందులోని వర్కర్లను తరలించారు. ఆ అణు కేంద్రంలో ఎటువంటి నష్టం జరగలేదు. కానీ స్థానిక అధికారులు మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పోస్టాఫీసుల్లో డిజిటల్ సేవలు




దేశ వ్యాప్తంగా పోస్ట్ ఆఫీసుల రూపు రేఖలు మారిపోనున్నాయి. వాటిలో డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రైవేట్ సెక్టార్ కు దీటుగా మారేందుకు... కస్టమర్లకు మరింత మెరుగైన, వేగవంతమైన సర్వీస్ అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనికోసం ఐటీ 2.0 టెక్నాలజీ ఉపయోగపడనుంది. ఈ సాంకేతికతను అందిపుచ్చుకుని ఇండియా పోస్ట్ డిజిటలైజేషన్ దిశగా శరవేగంగా అడుగులు వేస్తోంది. డిజిటల్ సేవల్లో భాగంగా సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఇన్ పోస్టల్ టెక్నాలజీ సహకారంతో అడ్వాన్స్ డ్ పోస్టల్ టెక్నాలజీని ఇండియా పోస్ట్ లాంఛ్ చేయనుంది. ఆగస్టు 1న ఇది ప్రారంభం కానుంది. రియల్ టైం ట్రాక్ అండ్ ట్రేస్, బల్క్ కస్టమర్ సర్వీస్, ఎలక్ట్రానిక్ ప్రూఫ్ ఆఫ్ డెలివరీ, ఓటీపీ, డిజిటల్ పేమెంట్స్.. ఇలాంటివన్నీ కస్టమర్లకు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటి వరకు కేవలం హెడ్ పోస్టాఫీసుల్లోనే డిజిటల్ చెల్లింపుల సదుపాయం ఉండేది. ఇప్పుడు అన్ని చోట్లా ఇది రానుంది.

## బీజేపీ తమిళనాడు వైస్ ప్రెసిడెంట్ గా ఖుష్బూ



**తమిళనాడు(ప్రశ్న న్యూస్):** తమిళనాడు రాష్ట్రానికి సంబంధించి బీజేపీ ఇంపార్టెంట్ డెసిషన్ తీసుకుంది. పార్టీ నాయకురాలు, నటి ఖుష్బూ సుందర్ కు కీలక పదవి కట్టబెట్టింది. ఆమెకు తమిళనాడు బీజేపీ వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పగించింది. పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదం మేరకు తమిళనాడులో బీజేపీ కొత్త టీంను ఏర్పాటు చేసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఖుష్బూ 2020లో కాంగ్రెస్ కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా, బీజేపీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా సేవలందిస్తున్నారు. ఇప్పుడు తమిళనాడు బీజేపీ ఉపాధ్యక్షురాలిగా ఎంపికయ్యారు. కొత్తగా ప్రకటించిన లిస్ట్ లో ఐదుగురు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, 14 మంది రాష్ట్ర కార్యదర్శులను బీజేపీ నియమించింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588